





# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం,
14 అక్టోబరు 2022


సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 6 | వెల 4/-

## తెలంగాణ-ఆంధ్ర మధ్య ఐకానిక్ కేబుల్ బ్రిడ్జి!

### ట్విటర్‌లో కేంద్ర మంత్రి గడ్కరీ

న్యూఢిల్లీ,: భారతదేశంలోనే మొట్టమొదటి ఐకానిక్ కేబుల్ కమ్ సస్పెన్షన్ బ్రిడ్జిని తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ నడుమ నిర్మించబోతున్నారు. కృష్ణా నదిపై రూ.1,082.56 కోట్ల అంచనా వ్యయంతో 30 నెలల్లోనే దీనిని పూర్తిచేసేందుకు ఆమోదముద్ర వేసినట్లు కేంద్ర రోడ్డురవాణా, హైవేల మంత్రి నితిన్ గడ్కరీ గురువారం ట్విటర్‌లో ప్రకటించారు. "ప్రగతి కా హైవే" అనే హ్యాష్ ట్యాగ్‌తో ఆయన ఈ ట్వీట్ చేయడం గమనార్హం. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా-కర్నూలు జిల్లా మధ్య సోమశిల వద్ద ఇది నిర్మితం కానుంది. ఇది పూర్తయితే ప్రపంచంలో రెండోది.. దేశంలో మొదటిది అవుతుందని.. హైదరాబాద్ నుంచి తిరుపతికి ప్రయాణ దూరం సుమారు 80 కిలోమీటర్లు తగ్గుతుందని గడ్కరీ తెలిపారు.



## పది పరీక్షల్లో ఆరు పేపర్లే

- 11 నుంచి ఆరుకు కుదింపు
- ముస్ముందూ అదే పద్ధతి
- 100% సిలబస్‌తో పరీక్షలు

హైదరాబాద్: పదో తరగతి ప్రశ్నపత్రాలపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకొన్నది. ఈ ఏడాది ఆరు పేపర్లకే వార్షిక పరీక్షలుంటాయని నిర్ణయించింది. గతంలో ఉన్న 11 పేపర్లను ప్రస్తుతం ఆరింటికి కుదించింది. నిరుడు కరోనా నేపథ్యంలో 30 శాతం సిలబస్‌ను తగ్గించి, 70 శాతం సిలబస్‌కే పరీక్షలు నిర్వహించారు. ఈసారి మాత్రం వందశాతం సిలబస్‌కు పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించింది. 80 మారులకు వార్షిక పరీక్షలు, 20 మారులకు ఇంటర్నల్స్ ఉంటాయి. ఈ ఆరు పేపర్ల విధానాన్ని శాశ్వతంగా కొనసాగించేందుకు అధికారులు ఆలోచిస్తున్నారు.పదో తరగతి పరీక్షల్లో అన్ని సబ్జెక్టులకు ఒకే సమాధాన పత్రాన్ని ఇస్తారు. కానీ, ఒక సైన్స్ పేపర్‌కు మాత్రం రెండు జవాబు పత్రాలిస్తారు. మొదట భౌతిక రసాయన శాస్త్రం పేపర్‌కు జవాబులు రాశాక, చివరి గంటన్నర సమయంలో జీవశాస్త్రం పేపర్‌కు సమాధానాలు రాయాల్సి ఉంటుంది. గతంలో తెలుగు, హిందీ రెండో భాషగా ఉండేవి. నిరుడు నుంచి ఉర్దూను కూడా ఇందులో చేర్చారు. మొదటి భాషగా తెలుగు లేదా హిందీ తీసుకొంటే విద్యార్థి రెండోభాషగా ఉర్దూ ఎంచుకోవచ్చు. ఉర్దూ ప్రథమ భాషగా ఉంటే తెలుగు లేదా హిందీ ద్వితీయభాషగా తీసుకోవచ్చు.



# బీజేపీకి పొరపాటున ఓటేస్తే చేనేతకు మరణశాసనమే

## చండూరులో కేటీఆర్ భారీ ర్యాలీ.. జనం ప్రభంజనం

- రాజగోపాల్‌రెడ్డికి 18 వేల కోట్ల కాంట్రాక్టిచ్చిండు
- 22 కోట్ల రాజగోపాల్‌ని 2200 కోట్లకు చేర్చింది మోదీ
- బీజేపీకి పొరపాటున ఓటేస్తే చేనేతకు మరణశాసనమే
- పంద్రాలాఖ్ వచ్చినోళ్లు ఎవరైనా ఉంటే మోదీకి ఓటెయ్యండి
- యాదాద్రి గుడిని అద్భుతంగా కట్టింది సీఎం కేసీఆర్ కాదా!
- గుడికి రూ.100 కోట్లడిగితే మోదీ వంద రూపాయలివ్వలే
- కేసీఆర్ కంటే పెద్ద హిందువా ప్రధాని మోదీ! ఎట్లయితడు?
- ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో కులవృత్తుల వికాసం
- మునుగోడును దత్తత తీసుకుంటా.. అభివృద్ధి బాధ్యత నాదే
- రోడ్ షోలో మంత్రి కేటీఆర్.. కూసుకుంట్ల నామినేషన్

హైదరాబాద్: మునుగోడులో మోత మోగించాలని, మూడో తేదీన జరిగే ఉప ఎన్నికలో కారు గుర్తుకు ఓటేసి.. టీఆర్ఎస్ జెండా ఎగరేయాలని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి కే తారకరామారావు పిలుపునిచ్చారు. మునుగోడు ఉప ఎన్నిక అహంకారానికి, ఆత్మగౌరవానికి మధ్య జరుగుతున్న యుద్ధమని చెప్పారు. మునుగోడులో ఫ్లోరోసిస్ నివారణకు 19 వేల కోట్లు ఇవ్వని మోదీ.. ఇక్కడ రాజగోపాల్‌రెడ్డికి మాత్రం 18వేల కోట్ల విలువైన కాంట్రాక్టు ఇచ్చారని ధ్వజమెత్తారు. రాజగోపాల్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో నియోజకవర్గ అభివృద్ధి కోసం చేసిన పని ఏమైనా ఉన్నదా? అని నిలదీశారు. మునుగోడు టీఆర్ఎస్ అభ్యర్థిగా కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గురువారం చండూరులో నామినేషన్ దాఖలు చేశారు.

## ఓటరు జాబితా ప్రకటనను అడ్డుకోలేం

ఎన్నికల కమిషన్ రాజ్యాంగబద్ధ సంస్థ

దాని విధుల్లో జోక్యం చేసుకోలేం

మునుగోడులో ఓటరు జాబితా.

అభ్యంతరాలపై తెలంగాణ హైకోర్టు



హైదరాబాద్: మునుగోడు నియోజకవర్గంలో ఓటర్ల జాబితా ప్రకటించకుండా కేంద్ర ఎన్నికల కమిషన్(ఈసీఐ)ను అడ్డుకోవడం కుదరదని హైకోర్టు స్పష్టం చేసింది. ఈసీఐ రాజ్యాంగబద్ధమైన సంస్థ అని.. దాని విధుల్లో జోక్యం చేసుకోవడం సాధ్యం కాదని తెలిపింది. మునుగోడు ఓటర్ల జాబితా ప్రకటనను అడ్డుకునేలా మధ్యంతర ఆదేశాలు జారీ చేయడానికి నిరాకరించింది. అయితే నియోజకవర్గంలో 2018 నుంచి ఎన్ని ఓట్లు పెరిగాయి..? కొత్తగా ఓటరు దరఖాస్తులు ఎన్ని వచ్చాయి..? ఎన్ని దరఖాస్తులను తిరస్కరించారు..? అనే అంశాలపై ప్రకటన ఇవ్వాలని ఈసీఐకి హైకోర్టు సూచించింది. మునుగోడు ఉప ఎన్నిక నేపథ్యంలో కేవలం రెండు నెలల్లోనే కొత్తగా 25 వేల ఓటరు దరఖాస్తులు వచ్చాయని.. వాటిని ఎలాంటి విచారణ లేకుండానే ఆమోదించారని.. ఇందులో అధికార పార్టీ కుట్ర ఉందని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి నేతృత్వంలోని ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫున న్యాయవాది రచనారెడ్డి వాదనలు వినిపించారు.



## తెలంగాణ-ఆంధ్ర మధ్య ఐకానిక్ కేబుల్ బ్రిడ్జి!

నల్లమల అడవులు, ఎత్తైన కొండలతో ప్రకృతి రమణీయంగా ఉంటుందన్నారు. ఈ వంతెనపై పాదచారులు నడిచేందుకు పొడవైన గ్లాస్ వాక్‌వే ఉంటుందన్నారు. తెలంగాణలోని కొల్లాపూర్ నుంచి ఏపీకి నేరుగా వెళ్లాలంటే పడవలో ప్రయాణించాల్సిందే. రోడ్డు మార్గంలో వెళ్లాలంటే దాదాపు 100 కిలోమీటర్లు అవుతుంది. ఈ వంతెన నిర్మాణం పూర్తయితే హైదరాబాద్ నుంచి కడప, చిత్తూరు, తిరుపతి వెళ్లేవారు కర్నూలు మీదుగా వెళ్లాల్సిన అవసరం ఉండదు.



### అంతులేని అభిమానమిది

కారు పైనున్న పార్టీ జెండాను ముద్దాడుతున్న ఓ కార్యకర్త


విజయదశమి శుభాకాంక్షలతో...

నిజాలను నిర్భయంగా చెప్పేందుకు... అవినీతి, అక్రమాల గుట్టు విప్పేందుకు... ప్రజా సమస్యల పరిష్కారానిపై, రాజకీయ నాయకులు తెర వెనుక బాగోతాలను తేట తెల్లం చేసేందుకు... మీ ముందుకు వస్తున్న

వార్త మిర్రర్ న్యూస్ ఛానల్

ఆదరించండి... ఆశీర్వదించండి

ఉప్పల వెంకటేష్, నెట్ వర్క్ ఇంచార్జ్

9199 49222450

# బహుపేట గ్రామం నుండి బిర్ల ఐయిలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



యాదాద్రి వార్త మిర్రర్ : యాదగిరిగుట్ట మండలం బహుపేట గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ లోకి చేరికలు జరిగాయి.. టీపీసీసీ మెంబర్–ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బీర్ల అయిలయ్య సమక్షంలో యువత కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు.బహుపేట పాల సంఘం చైర్మన్ మోటే భాస్కర్ తో పాటు యువకులు కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు.ఈ సంధర్భంగా బీర్ల అయిలయ్య కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు..పార్టీ లోకి చేరినవారిలో కుండే సిద్ధులు, రేగు సిద్ధులు,ఆసర్ల మల్లేష్,బూషే బిరయ్య,శివరాత్రి ప్రశాంత్,గజం నర్సింహులు,శివరాత్రి మహేష్,ఉపేందర్, సతయ్య,గజం అశోక్ తదితరులు కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు..ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం, మండల పార్టీ అధ్యక్షుడు కానుగు బాలరాజు,గ్రామ శాఖ అధ్యక్షుడు మోటే శంకర్,మండల కో అప్షన్ మెంబర్ యాకూబ్,యూత్ అధ్యక్షుడు చీర కిరణ్,ఉపఆధ్యక్షడు కుండే శ్రీశైలం,ప్రధన కార్యదర్శి భేతి కృష్ణ, బీర్ల ఫౌండేషన్ బహుపేట అధ్యక్షుడు బుడిగే భాను ప్రసాద్,రేగు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## గుండాల మండలంలో నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి



యాదాద్రి వార్త మిలన్ : ఆలేరు నియోజకవర్గ గుండాల మండలం కేంద్రంలో బిర్ల ఐయిలయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి పార్టీ నాయకులతో కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ భారత్ జోడో యాత్రతో భారత్ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని రాష్ట్రంలో కుటుంబ అవినీతి పాలనలో ప్రజలు విసిగిపోయారని రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని వివరించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంజీవరెడ్డి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# జిల్లాస్థాయి టెన్నికాయిట్ పోటీలు



చిట్యాల వార్త మిర్రర్ : అక్టోబర్ 15 నుండి 17వ తేదీ వరకు పెద్దపల్లి జిల్లాలో జరిగే6 వ అంతర్ జిల్లా టెన్నికాయిట్ ఛాంపియన్షిప్ లో పాల్గొనే నల్లగొండ జిల్లా సబ్ జూనియర్ మరియు సీనియర్ జట్ల ఎంపిక పోటీలను ఈరోజు ఉదయం 10 గంటలకు స్థానిక గ్రీన్ గ్రో హైస్కూల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. రాధిక , గ్రీన్ గ్రో కరస్పాండెంట్ వేణుగోపాల్ రెడ్డి క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలో జిల్లా వ్యాప్తంగా బాల బాలికలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాణాధికారి గోవర్ధన్ ,వ్యాయామ ఉపాధ్యాయుడు రాము ,జానకి, మహేష్, వరమ్మ,తదితరులు పాల్గొన్నారు. అని వాడపల్లి. రవీందర్ ప్రధాన కార్యదర్శి జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ ,నలగొండ లో ఒక ప్రకటనలో తెలియజేశారు. జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారుల వివరాలు. సబ్ జూనియర్ బాలురు 1 . ఆ రేవంత్ టి డబ్ల్యూ ఆర్ ఎస్ నకిరేకల్ 2. ఎం సుశాంత్ గ్రీన్ గ్రో చిట్యాల3. ఎన్ అజయ్ టి డబ్ల్యూ ఆర్ ఎస్ నకిరేకల్ 4. ఏ మహేష్ టి డబ్ల్యూ ఆర్ ఎస్ నకిరేకల్ సబ్ జూనియర్ బాలికలు ఏ.ఉష జడ్.పి.హెచ్.ఎస్ చర్లగౌరా రం జె.శివాని, జె.అక్షయ సాయి. , కె కీర్తన గ్రీన్ గ్రో చిట్యాల సీనియర్ బాలికలు ఏ నిషా నల్లగొండ ఎస్ శారద ,బి చందన చర్లగౌరారం , వి. భూమిక. గ్రీన్ గ్రో చిట్యాల, ఈ జట్లకు కోచ్ గా గంగాపురం రాము, వై .చంద్రశేఖర్ మేనేజర్ గా ఎం జానకి , ఎం మహేష్ వ్యవహరిస్తారు

# హనుమాస్ పల్లిలో సిసి రోడ్డు పనులను ప్రారంభించిన జడ్పిటిసి దశరథ్ నాయక్



కడ్తాల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 13 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కర్తాల్ మండలంలోని అనుమాసుపల్లి గ్రామంలో సిసి రోడ్లు ప్రారంభించిన జడ్పిటిసి జర్పుల దసరత్ నాయక్ జెడ్పిటిసి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కేసీఆర్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటీ జిల్లా సభ్యులు, కడ్తాల్ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. అందులో భాగంగానే ఈరోజు హనుమాస్పల్లి గ్రామంలో సిసి రోడ్డు పనులకు స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ చేసి ప్రారంభించారు. జిల్లా పరిషత్ నిధుల నుండి 5 లక్షల రూపాయల వ్యయంతో ఈ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందన్న గాంధీజీ మాటలను తూచా తప్పకుండా కేసీఆర్ పాటిస్తూ అదేవిధంగా గ్రామాలను అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శంకర్ వార్డు సభ్యులు శ్రీను కుమార్ మాజీ వార్డు సభ్యులు కేశవులు జగన్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజు గౌడ్ నాయకులు నరసింహ గౌడ్ కృష్ణయ్య మల్లేష్ జంగయ్య రామకృష్ణ శ్రీను కృష్ణ గ్రామ పెద్దలు నాయకులు పాల్గొన్నారు

## రవితేజ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం అందించిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్

ఆకుతోట పల్లి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 13 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు మండలంలోని ఆకుతోటపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గౌరారం గ్రామ పంచాయతీకి చెందిన అంకురీ క్రిష్ణయ్య కుమారుడు అంకురీ రవితేజ రోడ్డు ప్రమాదంలో బైక్ యాక్సిడెంట్ అయి గత వారం రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోవడం జరిగింది గ్రామ యువకుల ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు తలకొండపల్లి మండల జెడ్పిటిసి సభ్యులు ఉప్పల వెంకటేష్ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఆర్థిక సాయంగా 3000 మూడువేల రూపాయలు గ్రామ యువకుల ద్వారా అందజేశారు ఈ కార్యక్రమంలో కలకొండ వెంకటయ్య ,కుమార్ ,కృష్ణయ్య,గోరటి యాదయ్య , రాజు, విజయ్ చందర్, విజయ్, రాములు, వెంకటయ్య తదితరులు ఉన్నారు



# మునుగోడు గడ్డపై గులాభి జెండా ఎగురడం ఖాయం



### మహబూబ్ నగర్ శాసనమండలి సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి

వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 13 : నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం ఉప ఎన్నికలో భారత రాష్ట్ర సమితి అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఘన విజయం సాధించడం ఖాయం నియోజకవర్గంలోని ఏ గ్రామానికి వెళ్ళినా బిఆర్ఎస్ అభ్యర్థి, నాయకులకు ప్రజలంతా బ్రహ్మరథం పడుతూ కారు గుర్తుకే ఓట్లు వేస్తామని ఘంటాపథంగా ప్రకటిస్తున్నారు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సారధ్యంలోని తెలంగాణ ప్రభుత్వం అమలుచేస్తున్న వందలాది వినూత్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో అన్నివర్గాల ప్రజలు సుఖసంతోషాలతో జీవనం సాగిస్తున్నారు ఒకప్పటి కాంగ్రెస్ పార్టీ కి అడ్డాగా ఉన్న మునుగోడు నియోజకవర్గం బిఆర్ఎస్ ఖాతాకు చేరి ఈ ప్రాంతం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని నియోజకవర్గ ప్రజలంతా ముక్తకంఠంతో ప్రకటించి ఆధరిస్తున్నారు ఈ సందర్భంగా ఆటా, పాటలు, బతుకమ్మలతో బిఆర్ఎస్ స్వాగతం పలుకుతున్న ప్రజలను చూసి ఇతర పార్టీల అభ్యర్థులు ముందే వారి ఓటమిని అంచనా వేసుకుంటున్నట్లు తెలుస్తోంది

# శివన్న గూడెం లోని ఫ్లోరైడ్ బాధితుడు అంశాల స్వామి ఇంటి వెళ్లి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేసిన కేటీఆర్



మర్రిగూడ వార్త మినర్ : అంశాల స్వామి పరిస్థితి తెలుసుకొని గతంలో వ్యక్తిగతంగా ఆర్థిక సహాయం చేసిన కేటీఆర్ దాంతోపాటు ప్రభుత్వం నుంచి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కోసం ప్రభుత్వం తరఫున ఐదున్నర లక్షలు మంజూరు చేయించిన కేటీఆర్ మిగిలిన ఇంటి నిర్మాణానికి సంబంధించి తన కార్యాలయం ద్వారా పర్యవేక్షణ చేయించి పూర్తి చేయించిన కేటీఆర్, కేటీఆర్ ఆదేశాల మేరకు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి విద్యాసాగర్ ఇంటి నిర్మాణానికి సంబంధించిన పనులను పర్యవేక్షించారు. మునుగోడు లో కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నామినేషన్ పూర్తయిన తర్వాత నూతనంగా నిర్మించిన అంశాల స్వామి ఇంటికి అకస్మాత్తుగా వచ్చిన కేటీఆర్ అంశాల స్వామితో పాటు ఆయన తల్లిదండ్రుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న కేటీఆర్ అంశాల స్వామి ఇంట్లో భోజనం చేసిన కేటీఆర్ అంశాల స్వామి యోగక్షేమాలు, ఇంటి నిర్మాణం, ఆయన హెయిర్ కటింగ్ సెలూన్ గురించి వివరాలు అడిగి తెలుసుకున్న కేటీఆర్, అంశాల స్వామి కుటుంబానికి భవిష్యత్తులోనూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు కేటీఆర్



## ఎన్నికల్లో దళితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేని ముఖ్యమంత్రి కేసీఆర్

### భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ : రీజనల్ రింగ్ రోడ్డు కోసం దౌర్జన్యంగా సర్వేలు చేయడం మంచి పద్ధతి కాదు. ప్రవేట్ భూముల్లో నుంచి కాకుండా ప్రభుత్వ భూములలో నుంచి రోడ్డు వెళ్లేలా అలైన్మెంట్ మార్చాలి అని అన్నారు. ఇందిరా గాంధీ దళితులకు ఇచ్చిన అసైన్డ్ భూములు తీసుకొని వేలం వేయడం మంచిది కాదు హెచ్చరించారు. ప్రభుత్వ ఆదాయం పెంచడానికి వేరే మార్గం చూడాలి. ఎన్నికల్లో దళితులకు ఇచ్చిన హామీ నేరవేర్చలేని ముఖ్యమంత్రి కేసీఆర్ దళితుల భూములు లాక్కుని వేలం వేయడం మంచిది కాదు అన్నారు



## రాజగోపాల్ రెడ్డి విజయం కోసం ఇంటింటికి ప్రచారం

### బిజెపి నేత నాటి మల్లేష్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల్లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విజయం కోసం ఇంటింటికి ప్రచారాన్ని చేస్తున్నాం ప్రజల నుంచి మాకు ఆదరణ లభిస్తుంది బిజెపి నీ గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు టిఆర్ఎస్ ప్రభుత్వం చెబుతున్నట్టు ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు వెళ్లాయని గొప్పలు చెప్పుకుంటున్నారు తప్ప ప్రతి ఇంటిలో సమస్యలే ఉన్నాయని నాటి మల్లేష్ గౌడ్ అన్నారు గెలిచేది బిజెపి అని గంటాపదంగా చెప్పారు.



## కేటీఆర్ రాక కోసం ఘనంగా ఏర్పాటు చేసిన సర్పంచ్ సికీల మెట్ల శ్రీహరి

యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నామినేషన్ వేస్తున్న సందర్భంలో ముఖ్యఅతిథిగా టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నారాయణపూర్ మీదుగా వెళుతున్న సందర్భంగా స్థానిక సర్పంచ్ సికిల మెట్ల శ్రీహరి తన గ్రామం మీదుగా వెళుతున్న మంత్రులను ఎమ్మెల్యేలను ఎమ్మెల్సీలను సాదరంగా ఆహ్వానం పలుకుతూ ప్రతి ఒక్కరిని ఆత్మీయంగా పలకరించి శాలువలతో సత్కరించి బోకే లు అందజేసి ఆహ్వానించారు



## రాజగోపాల్ రెడ్డి విజయం కోసం కాల్వలపల్లి ర్యాలీలో పాల్గొన్న బూడిద బిక్షమయ్య గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు ఎన్నికల్లో రాజగోపాల్ రెడ్డి విజయం కోసం గ్రామ గ్రామాల్లో ర్యాలీలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ మునుగోడు ఎన్నిక రావడానికి గల కారణాలను ప్రజలకు వివరిస్తూ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ బూడిద బిక్షమయ్యగౌడ్ గ్రామాల ప్రజలని చైతన్య పరుస్తున్నారు



## చికిత్స పొందుతున్న వ్యక్తికి ఐక్యత ఫౌండేషన్ తోడు

### చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ ఎన్నారై సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సమకూర్చిన పదివేల రూపాయలను అందుచేత వెల్దండ మండల పరిధిలోని రాఘాయిపల్లి గ్రామానికి చెందిన మేొడే మల్లేష్ అనారోగ్యంతో బాధపడుతూ హైద్రాబాద్ లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు విషయాన్ని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ ఎన్నారై సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి దృష్టికి తీసుకుపోవడంతో ఆయన సమకూర్చిన పదివేల రూపాయలను గురువారం మాజీ సర్పంచ్ రామచంద్రయ్య రాములు చికిత్స పొందుతున్న వ్యక్తి కుటుంబ సభ్యులకు అందించారు అందించారు ఫౌండేషన్ సభ్యులు కొండలు తోపాటు తదితరులున్నారు

## కొత్త ఎల్ఈడి లైట్ల బిగింపు



చిట్యాల వార్త మిర్రర్ : చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోగల రహదారి పక్కన గల సర్వీస్ రోడ్డు నందు నూతన వీధిలైట్లను ఏర్పాటు చేస్తుంది రోడ్డుకు ఇరువై పున ఉన్న సర్వీస్ రోడ్ల వెంట ఉన్న పాతలైట్లను తీసివేసి కొత్త ఎల్ఈడీ లైట్లు జిఎమ్ఆర్ సిబ్బంది ఏర్పాటు చేశారు లైట్లు వెలగని సమస్యను మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది



## బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 13 : నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం నాంపల్లి మండలం రేవల్లి గ్రామంలో ఎమ్మెల్సీ శ్రీ కశిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో 50 బైక్ లతో భారీ ర్యాలీని మునుగోడు నియోజకవర్గ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నామినేషన్ సందర్భంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోపాల్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు నరసింహ గౌడ్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు వెంకన్న, ఉపసర్పంచ్ నేతల వెంకన్న, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినారు



## శ్రీవారి సన్నిధిలో తోట గిరియాదవ్ అమంగల్ మార్కెట్ యార్డ్ వైస్-చైర్మన్

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 13 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమంగల్ మున్సిపాలిటీ పరిధి తిరుమల తిరుపతి దేవస్థానన్ని గురువారం అమనగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట గిరియాదవ్ కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని సందర్శించరు. వెంకటేశ్వర స్వామిని దర్శించుకొన్ని మొక్కులు చెల్లించుకున్నారు తోట బుచ్చయ్య, తోట సుగుణమ్మ,తోట కళావతి, తోట అభిషేక్, తోట మిట్టు ఉన్నారు

## ఎన్ఎస్ యు ఐ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడిగా రాచకొండ భార్గవ్



చౌటుప్పల్ వార్త మిర్రర్: చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామానికి చెందిన రాచకొండ భార్గవ్ ను ఎన్ ఎస్ యు ఐ మునుగోడు అసెంబ్లీ అధ్యక్షునిగా నియమిస్తూ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రాచకొండ భార్గవ్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి, మునుగోడు ఉప ఎన్నిక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చెల్లమల్ల కృష్ణారెడ్డి,ఎన్ ఎస్ యు ఐ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జ్ అక్షయ్ లాక్రా, ఎన్ ఎస్ యు ఐ నల్లగొండ ఇంచార్జ్ రాహుల్ గౌడ్, ఎన్ ఎస్ యు ఐ యాదాద్రి జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్, ఎన్ ఎస్ యు ఐ యాదాద్రి జిల్లా ఇన్చార్జ్ లలిత్ యాదవ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.నాపై నమ్మకం ఉంచి నన్ను ఎన్నుకున్నందుకు నా నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని మునుగోడు ఉప ఎన్నిక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి రెడ్డి గెలుపుకై కృషి చేస్తానని, రాబోయే రోజులలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అహర్నిశలు కష్టపడతానని అన్నారు.



## మునుగోడు లో ఇంటింటి ప్రచారం చేస్తున్న బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి

వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 13 : మునుగోడు నియోజకవర్గం చండూర్ మున్సిపాలిటీ పరిధిలో శాసన మండలి సభ్యులు ఎల్. రమణ తో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాష్ట్ర టీఆర్ఎస్ నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి

## మృతుని కుటుంబానికి ఐక్యత ఫౌండేషన్ ఆర్థిక సహాయం



తలకొండపల్లి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 13 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం జంగారెడ్డిపల్లి గ్రామంలో మీసాలా శ్రీను ఇంటి యాజమని చనిపోవడం వల్ల కుటుంబ ఆర్థికంగా ఇబ్బందిలో ఉన్న విషయం వీరన్నపల్లి సరూపంచ్ నాగమణి లింగంగౌడ్ ద్వారా తెలుసుకున్న ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి వెంటనే స్పందించి ఆ కుటుంబానికి 5000 రూపాయలు అందజేయడం జరిగింది వాలా బార్య మీసాల కుమారి కి ఇవాడం జరిగింది వీరన్నపల్లి సరుపంచ్ నాగమణి లింగం గౌడ్ గౌరిపల్లి సరూపంచ్ అనురాధ నరేందర్ ఐక్యత ఫౌండేషన్ సబ్యులు నునే రాఘువేందర్ మిన్నల వినయ్ మీసాలా పెంటయ్య పరమేశ్ రాములు మైసయ్య వెంకటేష్ బాలు గ్రామ యువకులు ఉన్నారు

## పురాతన శివాలయానికి 5 లక్షల రూపాయలు విరాళం ప్రకటించిన ఐత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘువేందర్‌రెడ్డి

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 13 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని పురాతన శివాలయం పునర్నిర్మాణానికి విరాళం గతంలో ఐదు లక్షల రూపాయలను ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి శివాలయనికి ప్రకటించారు శివాలయ పునర్నిర్మాణం కొరకు తనవంతు సహకారాన్ని అందిస్తామని అనడం జరిగింది, ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి ఆలయ నిర్మాణ పనులను పరిశీలించి మొదటి విడతగా ఒక లక్ష రూపాయల చెక్కును ఆలయ నిర్వాహకులకు అందజేశారు.మిగతా నాలుగు లక్షల రూపాయలను ఆలయ నిర్మాణ పనుల విడతల వారిగా అందజేస్తామని చెప్పారు,ఆలయ పునర్నిర్మాణ నికి ఎప్పటికి ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ శ్రీపతి రాజు,గణేష్,హసన్,షఫీ,జగన్,కొండల్, కాలనీవాసులు శివాలయ నిర్మాణ నిర్వాహకులు రమేష్ యాదవ్,రాజు,శ్రీనివాసులు,రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు



# అపర చాణక్యుడు మా సిరికొండ

**బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కోడారి రమేష్ యాదవ్**

**మండలంలో ఉద్యమంలా కొనసాగిన సిరికొండ జన్మదిన వేడుకలు**



మొగుళ్ళపల్లి : వార్త మిర్రర్ : తెలంగాణ ఉద్యమ కెరటం.. తెలంగాణ జ్ఞానశీలి..బహుజన నేత..తెలంగాణ రాష్ట్ర సమితి వ్యవస్థాపక సభ్యులు.. మన అస్తిత్వం కోసం తెలంగాణ రాష్ట్ర సమితిని చెక్కిన 'శిల్పి'.. బంగారు భూపాలపల్లి 'రూపశిల్పి'.. భూపాలపల్లి నుంచి గెలుపొంది..తెలంగాణ రాష్ట్రపు తొలి "అసెంబ్లీ శాసనసభాపతి" గా పదవిని అలంకరించిన అపర చాణక్యుడు సిరికొండ మధుసూదనా చారి అని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కొడారి రమేష్ యాదవ్ అన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్సీగా కొనసాగుతున్న సిరికొండ మధుసూదనాచారి జన్మదిన వేడుకలు మొగుళ్లపల్లి మండల కేంద్రంలో గురువారం సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చదువు అన్నా రెడ్డి, మొగుళ్ళపల్లి ఎంపీటీసీ ఎర్రబెల్లి వనిత పూర్ణచందర్ రావుల నేతృత్వంలో నిర్వహించిన జన్మదిన వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. భూపాలపల్లి నియోజకవర్గానికి మధుసూదనా చారి చేసిన సేవలను రమేష్ యాదవ్ కొనియాడారు. గ్రామ గ్రామాలలో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో అయినా సఫలీకృతుడయ్యాడని, ఒక వైపు తనను నమ్ముకున్న ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడమే కాకుండా.. స్వచ్ఛందంగా ఇతరులకు కూడా సహాయం చేస్తూ..ప్రజల మన్ననలను పొందుతూ.. ఆపద వచ్చిందంటే నేనున్నానంటూ..భుజం తట్టి.. వారి బాధలను విని..వారి కన్నీళ్లను తుడిచేందుకు పెద్దన్నగా మారి.. అందరివాడిలా.. ఆపద్బాంధవుడిలా భూపాలపల్లి నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్కరిని అక్కున చేర్చుకొని..ఆయనకున్న దాంట్లో ఆర్థిక సహాయం చేస్తూ.. చేయూతనిస్తూ.. అందరివాడిలా అనిపించుకుంటున్న సిరికొండ మధుసూదనా చారి ఇంకా ఉన్నత పదవులను అధిరోహించాలని రమేష్ యాదవ్ కాంక్షించారు. అనంతరం మండల కేంద్రంలో ఆటపాటలతో మహిళలు కోలాటాలు, డప్పు చప్పులతో ఒగ్గు కళాకారుల ప్రదర్శన, డీజే పాటలతో బాణసంచాను పేల్చి.. మొగుళ్లపల్లి చౌరస్తాలో అంబరాన్నంటేలా సిరికొండ మధుసూదన చారి జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి, స్వీట్లు, పండ్లను పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. కాగా కొడారి రమేష్ యాదవ్ పిలుపు మేరకు గ్రామ గ్రామాన సిరికొండ జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో మొగుళ్ళపల్లి సర్పంచ్ మోటే ధర్మారావు, సర్పంచుల ఫోరం మండల ఉపాధ్యక్షుడు దానవేణి రాములు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు మంద సుధాకర్, సర్పంచులు గాలి చంద్రమౌళి, లడే సమ్మక్క మహేందర్, బొచ్చు సరళ శ్రీనివాస్, పెంతల రాజేందర్ రెడ్డి, కొనుకటి అరవింద్ రెడ్డి, తిప్పారపు యుగంధర్, సుమారు మరో 500 మంది నాయకులు.. కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆహార చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

**జాయింట్ కలెక్టర్ కె స్వర్ణలత**

భూపాలపల్లి : వార్త మిర్రర్ : ప్రతి పౌరుడు ఆహార చట్టం 2013 పై అవగాహన కలిగి ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ కె స్వర్ణలత పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో ఆహార దినోత్సవ చట్టం అవగాహన సదస్సును జాయింట్ కలెక్టర్ కె స్వర్ణలత అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆహార పదార్థాల శాఖల గురించి ప్రస్తావిస్తూ.. శాఖలలోని ప్రతి ఒక్కరూ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ పురుషోత్తం, సోషల్ వెల్ఫేర్ అధికారి సునీత, డి డబ్ల్యు ఓ శ్యామల్, బీసీ వెల్ఫేర్ ప్రాజెక్ట్ అధికారి ఉమాదేవి, సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్లు ఏం అనిల్, ఎండి అబ్దుల్ రజాక్, మరియు ఎంఈఓలు, అంగన్వాడి కార్యకర్తలు, రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.




## దోబీ ఘాట్ ఏర్పాటు కోసం ఎమ్మెల్యే జి.జైపాల్ యాదవ్‌కు వినతి



వార్త మిర్రర్ , కల్వకుర్తి :జిల్లెల్ల గ్రామంలో స్థల సేకరణతో పాటు దోభిఘాట్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని స్థానిక ఎమ్మెల్యే జి. జైపాల్ యాదవ్ ను గురువారం కల్వకుర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లెల్ల గ్రామ రజక సంఘం నాయకులు, స్థానిక సర్పంచ్ ఎముక జంగయ్య తో కలిసి వినతి పత్రం అందజేశారు. గ్రామంలో ఎంతో మంది రజకులు వృత్తి నమ్ముకుని జీవనాధారం కొనసాగిస్తున్నారని, తమకు దోబీ ఘాట్ ఏర్పాటు చేసి నిర్మాణానికి సహాయ, సహకారాలు అందించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా వృత్తిపై జీవిస్తున్న తమకు ఇప్పటి వరకు దోబి ఘాట్ ఏర్పాటు చేయలేదని సూచించారు. స్పందించిన ఎమ్మెల్యే జి. జైపాల్ యాదవ్ వెంటనే స్థానిక కలెక్టర్ కు దోబీ ఘాట్ నిర్మాణానికి స్థల సేకరణతో పాటు దోబీ ఘాట్ నిర్మానానికి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రంలో లిఖిత పూర్వకంగా పేర్కొన్నారు. తమకు అడిగిన వెంటనే స్థల సేకరణతో పాటు నిర్మాణానికి సహకరించిన సహకరించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కు జిల్లా రజక సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాచూరు ఎంపిటిసి వెంకటయ్య యాదవ్, మాజీ సర్పంచ్ వెంకటయ్య, మాజీ డైరెక్టర్ శ్రీశైలం, రజక సంఘం గౌరవ అధ్యక్షులు దశరథం, అధ్యక్షులు ఏ.రవి, , ఉపాధ్యక్షులు ఏ.గణేష్ ఏ.మహేష్ , ఏ.శ్రీహరి, ప్రధాన కార్యదర్శి ఏ. ఇదమయ్య, శ్రీహరి, కోశాధికారి ఏ. ఆంజనేయులు, ఏ.రాజేష్, పి.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## బాల పరిరక్షణ కమిటీ ఎన్నిక

రేగొండ : వార్త మిర్రర్ : బాలల హక్కుల పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని గ్రామ సర్పంచ్ మెరుగు విజయ్ కుమార్ యాదవ్ అన్నారు.మండలంలోని దుంపిల్లపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో టీచర్ పెరమండ్ల భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాలల పరిరక్షణ హక్కుల కమిటీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఆత్మన్యూనతా భావాన్ని విడనాడి ఆత్మవిశ్వాసంతో పిల్లలు ముందడుగు వేసేలా తల్లితండ్రులు కృషి చేయాలని అన్నారు.జీవితంలో సాధికారతకు విద్య ఒక్కటే ఏకైక మార్గమని అన్నారు. గ్రామంలో అక్షరాస్యతను పెంచే విధంగా ప్రతి ఒక్కరు చొరవ చూపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నీరటి రంజిత్,పంచాయతీ సెక్రటరీ శ్రావణ్ కుమార్, అంగన్వాడి టీచర్ మెరుగు రమాదేవి,ఆశా వర్కర్లు లతా , హైమావతి వార్డు సభ్యులు, గ్రామ యువకులు, ప్రజలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు



పరకాల : వార్త మిర్రర్ : తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నుండి టీఆర్ఎస్(బీఆర్ఎస్)లో చేరుతున్నారని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గురువారం హన్మకొండలోని ఎమ్మెల్యే నివాసంలో గీసుగొండ మండలం సూర్యతండా గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తూ టీఆర్ఎస్(బీఆర్ఎస్) గ్రామ పార్టీ నాయకులు అజ్మీరా వినోద్,బానోతు వీరన్న,బానోతు నర్సింగం, సర్పంచ్ వాంకుడోతు బాలరాజు ఆధ్వర్యంలో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో టీఆర్ఎస్(బీఆర్ఎస్)లో చేరారు.వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి, తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్టు పార్టీలో చేరిన వారు అన్నారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ. కేసీఆర్ పాలన దేశానికి ఎంతో అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కేసీఆర్‌తోనే బంగారు భారత్ సాధ్యమవుతుందని అన్నారు. పార్టీలో చేరినవారు. ఉప సర్పంచ్ బానోతు శ్రీనివాస్, నాయకులు బానోతు బాలు, గుగులోతు కిషన్,బాదావత్ నర్సింహా,భూక్యా బద్రు, శ్రీను, రాజు,బాదావత్ తిరుపతి, బానోతు దేవులం,అజమీర వీరన్న ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి ధర్మారావు,నాయకులు అంకతి నాగేశ్వర్ రావు,పుంద్రు జైపాల్ రెడ్డి,జూలూరి లెనిన్, తదితరులు పాల్గొన్నారు.

## క్రిమిసంహారక మందు తాగి..అనాధగా వృద్ధుడి ఆత్మహత్య

మొగుళ్ళపల్లి : వార్త మిర్రర్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పిడిసిల్ల గ్రామానికి చెందిన మాదారపు భద్రయ్య గౌడ్ (57) సంవత్సరాల వృద్ధుడు అనారోగ్యానికి గురై..మానసిక క్షోభను అనుభవిస్తూ ఈనెల 11న మంగళవారం క్రిమిసంహారక మందు తాగగా.. గమనించిన గ్రామస్తులు వరంగల్ ఎంజీఎంకు తరలించారు. కాగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. 4 ఏళ్ల క్రితం భార్య మృతి చెందగా.. కుమారుడు హైదరాబాదుకు వెళ్లి ఒక ప్రైవేట్ కంపెనీలో పని చేస్తున్నాడు. ఒంటరిగా ఉంటున్న అతను అనారోగ్యానికి గురై..మానసిక క్షోభ చెందుతూ..జీవితంపై విరక్తి చెంది, క్రిమి సంహారక మందు తాగి ఆత్మహత్యకు పూనుకున్నాడు. విషయం తెలుసుకొని హైదరాబాద్ నుంచి తరలివచ్చిన కుమారుడు మాదారపు కోటి గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జాఢీ శ్రీధర్ తెలిపారు.



## లక్ష్మణ్ కానిస్టేబుల్‌కు ఘనంగా సన్మానం

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 13 : కల్వకుర్తి పట్టణ ఎస్ఐ రమేష్ యాదవ్ ఆదేశాల మేరకు జరిగిన దొంగతనం పై కానిస్టేబుల్ లక్ష్మణ్. హెూమ్ గార్డ్ హబీబ్ హుస్సేన్. పోయిన బంగారాన్ని తిరిగి బాధితులకు అప్పజెప్పారు. ఇవ్వకపోతే రిమాండ్ చేసి జైల్ కి పంపిస్తాను అని బెదిరించారు దాంతో భయపడి వారు బంగారాన్ని ఒక స్థలంలో పడేశారు దాన్ని చూసి అప్పజెప్పిన వారి యొక్క కుటుంబ సభ్యులు దీనికి సంబంధించిన ఈ తతంగం జరిగింది దసరా పండుగ రోజు. 13-10-22 నాడు రికవరీ అయినది కల్వకుర్తి సమీపంలోని సూర్య లత కాటన్ మిల్ లో పనిచేస్తున్న బాల మల్లయ్య. లక్ష్మి . కాటన్ మిల్ లో పని చేస్తున్నప్పుడు రెండు తులాల పైబడిన బంగారు షేర్ పడిపోవడంతో పని అయిపోయిన తర్వాత చూసుకోగా తన బంగారు గొలుసు కనిపించకపోవడంతో తోటి ఆమె అడిగింది అడగగా వారు మేము తీయలేదు అని సమాధానం చెప్పారు ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా స్పందించిన పోలీసులు వెంటనే తమ కానిస్టేబుల్ ను సూర్య లత కాటన్ మిల్లుకు పంపగా తోటి సిబ్బందికి తదుపరి ఎవరైతే దొంగలించిన వారు ఉంటే తీసుకువెళ్లి బాత్రూంలో పడేయాలి సంబంధిత పోలీసు వారు సూచించారు ఈ విషయం పై సీరియస్ గా తీసుకున్న పోలీసువారికి పోయిన బంగారాన్ని దొరక పట్టుకొని బాధితులకు అప్పజెప్పడం జరిగింది ఈ విషయమై బాధితులు కానిస్టేబుల్ లక్ష్మణ్ ని పంచడం జరిగింది ఆయనకు ఆయన పై అధికారులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ కానిస్టేబుల్. హెూమ్ గార్డ్ హబీబ్ హుస్సేన్ . ను పై అధికారులు అభినందించారు అనంతరం ఆయన తోటి సిబ్బంది, హెడ్ కానిస్టేబుల్ ముజీబ్, హెడ్ కానిస్టేబుల్ శ్యామ్ కానిస్టేబుల్ శ్రీనయ్య, మహిళా కానిస్టేబుల్ భాగ్యమ్మ . సన్మాన కార్యక్రమాంలో తదితరులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ అంటే కోమటిరెడ్డి.. కోమటిరెడ్డి అంటే కాంగ్రెస్

యాదాద్రి వార్త మిర్రర్ : యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చనిపోయేవరకు కాంగ్రెస్ పార్టీ లోనే ఉంటాడు. నేను పార్టీ పదవిని మాత్రమే ఆశించాను...మంత్రి ,ముఖ్యమంత్రి పదవులు నాకు అవసరం లేదు. కాంగ్రెస్ పార్టీ లో ఎప్పుడు కూడా ముందస్తుగా టికెట్లు ప్రకటించరు,సర్వే చేసి 6 నెలల ముందు టికెట్లు ప్రకటించాలి. టిఆర్ఎస్ పార్టీ నాయకుల్లో ఎవరు బయట ఉంటారో,ఎవరు లోపలికి వేళతారో తెలియని పరిస్థితి. రాష్ట్రం లోని సంపదంతా కేసీఆర్ కుటుంబానికే సరిపోవడం లేదు... మిగులు బడ్జెట్ తో రాష్ట్రాన్ని అప్పుగిస్తే పప్పు,బెల్లం లా పంచిపెట్టారు. ఆరోగ్యశ్రీ లో 1000 కోట్లు ప్రీమియం కడితే రాష్ట్రం మొత్తం ఉచిత వైద్యం ఇవ్వొచ్చు... అవసరం లేని కాళేశ్వరానికి 2 లక్షల కోట్లు ఖర్చు పెట్టాడు,కానీ రైతులకు రుణ మాఫీ చేయలేదు... రాష్ట్రం లో పనికిరాని మంత్రులు ఉన్నారు... 9 ఏండ్లల్లో నిజమైన పేదవానికి ఒక్కరికి కూడా ఇల్లు కట్టించలేకపోయాడు...



## టిఆర్ఎస్ ఎన్ని కుట్రలు చేసినా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విజయాన్ని ఆపలేరు

### కోమటిరెడ్డి లక్ష్మీ రాజగోపాల్ రెడ్డి

చౌటుప్పల్ వార్త మిర్రర్: ధర్మానికి అధర్మానికి జరుగుతున్న యుద్ధంలో ధర్మం వైపు నిలబడ్డ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని మునుగోడు ప్రజలు అభినందిస్తున్నారు, ఆశీర్వదిస్తున్నారు, గ్రామ గ్రామాన బ్రహ్మరథం పడుతున్నారని కోమటిరెడ్డి లక్ష్మీ రాజగోపాల్ రెడ్డి అన్నారు. గురువారం చౌటుప్పల్ మండల కేంద్రంలోని 11వ వార్డులో భాజాపా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో కోమటిరెడ్డి లక్ష్మీ రాజగోపాల్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న సంక్షేమ పథకాలు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అందనివ్వకుండా అహంకార భావంతో కుటుంబ పరిపాలనతో తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని అనేక రకాల సందర్భంలో ముఖ్యంగా అసెంబ్లీలో మునుగోడు ప్రజల ఆత్మ గౌరవం కోసం పదేపదే వేడుకున్నా ప్రతిపక్షంలో ఉన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పై నిరంతరం కేసీఆర్ వివక్ష చూపారని అన్నారు. మునుగోడు ప్రజలు కెసిఆర్ కుటుంబ పాలనకు స్వస్తి పలకాలని అనుకుంటున్నారని అన్నారు. మోటార్లకు మీటర్లు వస్తాయన్న కెసిఆర్ మాటలు ఎంతవరకు వాస్తవం కావని, హుజురాబాద్ లో ఉపఎన్నిక సందర్భంగా ఈటెల రాజేందర్ ఆ ప్రాంతంలో మోటార్లకు మీటర్లు వచ్చాయా అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రజలకు ఎక్కడ ఇస్తే భాజాపా వైపు తెలంగాణ ప్రజలు స్వార్థంతో మక్కువ చూపుతారేమోనన్న స్వార్థంతో పథకాలను ప్రజలకు అందనీయకుండా చేస్తున్న కేసీఆర్ ని మునుగోడు ప్రజలు తమ ఓటుతో సమాధానం చెప్తారన్నారు. మునుగోడులో బిజెపి జైత్రయాత్రను తట్టుకోలేకపోతున్న టిఆర్ఎస్ నాయకులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విజయాన్ని ఆపలేరు అన్నారు. కెసిఆర్ నియంతృత్వ పాలనకు ముగింపు మునుగోడు నుండే ప్రజలు నాంది పలుకుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ భాజపా మున్సిపల్ అధ్యక్షులు ఉడుగు వెంకటేశం గౌడ్, అధిక సంఖ్యలో భాగస్వాములు పాల్గొన్నారు.

## పేదలకు కొండంత అండ కళ్యాణలక్ష్మి పథకం : ఎమ్మెల్యే చల్లా

పరకాల : వార్త మిర్రర్ : కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలు పేద, మధ్య తరగతి వర్గాలకు కొండంత అండగా నిలుస్తున్నాయని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం కేసీఆర్ పేదింటి ఆడపడుచుల వివాహాలకు ఆర్థిక చేయూతనందించే బృహత్తర పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. గీసుగొండ, సంగెం, ఖిలా వరంగల్ మండలాలకు చెందిన 63 మంది లబ్దిదారులకు రూ.63 లక్షలకు పైగా విలువచేసే కళ్యాణ లక్ష్మీ చెక్కులను హనుమకొండలోని వారి నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... వేలాది మంది పేద, మధ్య తరగతి కుటుంబాలకు షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మీ పథకాల ద్వారా ఒక లక్షా నూటపదహారు రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం కేసీఆర్ పేదింటి ఆడపడుచుల వివాహాలకు ఆర్థిక చేయూతనందిస్తున్నారని . అర్హులైన ప్రతి ఒక్కరికి కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా ఆర్థిక సహాయాన్ని అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలాల ముఖ్య నాయకులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఉపఎన్నిక ఉంటేనే అభివృద్ధా, ఇదేనా ప్రభుత్వ విధానం

### బీసీ రాజ్యాధికార సమితి కన్వీనర్ దాసు సురేష్

రంగారెడ్డి అర్బన్ వార్త మిర్రర్ అక్టోబర్ 13 : ఉప ఎన్నిక ఉంటేనే అభివృద్ధా ? ఇదేనా ప్రభుత్వం నడిపించాల్సిన విధానం అని చండూరు కేంద్రంగా బీసీ రాజ్యాధికార సమితి కన్వీనర్ దాసు సురేశ్ మండిపడ్డారు.. గురువారం మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా నియోజక వర్గంలోని పలు మండలాల నుండి చండూరుకు విచ్చేసిన బీసీ నాయకులతో మునుగోడు ఉపఎన్నిక కారణాలను విశ్లేషించారు.. ఈ ఎన్నికలో అవలంభిచాల్సిన వ్యూహాలను చర్చించారు.. తదనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దాసు సురేశ్ మాట్లాడుతూ ఉప ఎన్నిక ఎవరికోసం వచ్చిందో ప్రజలు ఒకమారు ఆలోచించాలన్నారు.. ఎమ్మెల్యే లేదా ఎంపీ చనిపోతే వచ్చే ఉప ఎన్నిక నేడు ప్రజల సమస్యలను తీర్చకుండా వ్యక్తిగత , పార్టీల ప్రయోజనాల కోసం వచ్చిన విషయాన్ని ప్రజలు గుర్తెరగాలన్నారు.. ఒక పార్టీ 18 వేల కోట్ల కాంట్రాక్టును కేవలం మునుగోడు ఉప ఎన్నికకు ఖర్చు పెడుతున్న వైనాన్ని చూస్తే ప్రజల సొమ్మును ఎన్నికల సమయంలో ప్రజలకు లంచంగా గుప్పిస్తున్న విధానాన్ని తప్పు బట్టారు..నిజానికి ఉప ఎన్నిక కోసమే కాంట్రాక్టు అయితే మునుగోడు నియోజక వర్గంలోని ప్రతీ ఓటరుకు అందాల్సింది 11 లక్షల రూపాయలని తేల్చి చెప్పారు.. ఇప్పుడు పోటీలో దిగే ప్రజా ప్రతినిధి నిజంగానే ప్రజల గోడు విన్నవాడయితే మునుగోడులో రోడ్ల దయనీయ పరిస్థితికి , తాగునీటి అసౌకర్యానికి, దారుణ డ్రైనేజీ పరిస్థితికి, అసౌకర్య వైద్య సదుపాయాలకు కారణమెవరన్నారు.. ఈ జిల్లలో అధిక సంఖ్య గల చేనేత ఆత్మహత్య బాధిత కుటుంబాల కోసం కావాల్సిన నష్టపరిహారం కేవలం 20 కోట్ల రూపాయలు విడుదల చేయడానికి ప్రభుత్వానికి మనసెందుకు రావడం లేదని పక్క రాష్ట్రాల ప్రజలను ఆదుకునే ఉదార స్వభావం ఉన్న ప్రభుత్వం మన రాష్ట్ర ప్రజలను ఎందుకు పట్టించుకోవడం లేదో ప్రజలకు చెప్పాలన్నారు ..రైతు బీమాను 2018 ఎలక్షన్ల ముందు విడుదల చేయడాన్ని , వృధాప్య, వితంతు,వికలాంగుల పెన్షన్లను ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా విడుదల చేయడాన్ని తూర్పారబట్టారు.. 60 శాతం పైనున్న బీసీ అభర్థులకు ప్రధాన పార్టీలు బీ ఫామ్ లు అందజేయక పోవడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు.. బీసీ ల పట్ల అన్ని రాజకీయ పార్టీల విధానం ఒకేలా ఉందని ఆరోపించారు.. మునుగోడు ఉప ఎన్నిక ద్వారా బీసీల పట్ల పార్టీల విధానం స్పష్టంగా అర్ధమయ్యిందని , బీసీలు కులాలుగా వీడకుండా బీసీ లుగా ఐక్యంగా



ఉండాలన్నారు.. బీసీల లెక్కలు తేలాలని ..బీసీల జనగణన జరగాలని ,బీసీ బిల్లును సాధించుకోవాలని అప్పుడే బీసీ లకు రాజకీయంగా లబ్ది జరుగుతుందని పేర్కొన్నారు .. బిసి రాజ్యాధికార సమితి ప్రస్తుతం నిర్మాణ దశలో ఉందని మునుగోడు ఉప ఎన్నికలో ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజలకు ఎత్తి చూపడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు.. ఉప సందర్భంగా మునుగోడు లోని అన్ని మండలాలను విస్తృతంగా పర్యటిస్తామన్నారు .. క్షేత్రస్థాయి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం పెంపొందిస్తామని తెలిపారు.అనూహ్యంగా పార్టీల రాజకీయ ప్రయోజనాల కోసం వచ్చిన మునుగోడు ఉప ఎన్నికను రాష్ట్రంలోని బీసీలకు రాజకీయ చైతన్యం పెంపొందించే విధంగా వినియోగించుకుంటామన్నారు. ప్రజలు ఇప్పటికైనా సంఘటితమవ్వడం నేర్చుకోవాలన్నారు..ప్రజలకు పంచుతున్న సొమ్ము దొంగ సొమ్ము అని, నాయకులు మన ఓట్లను ఎత్తుక పోవడానికి వచ్చిన దొంగలని వ్యాఖ్యానించారు ..ఇప్పటికైనా ప్రజలు అన్ని గ్రామాల్లో ప్రజాప్రతినిధులు నుండి తమ సమస్యలు , పరిష్కార మార్గాలను పూచీకత్తు బాండ్ పేపర్ పై రాసే విధంగా జాగ్రత్త పడాలన్నారు .. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు చాపర్తి కుమార్ గాడ్గే, ఊరుగొండ శివ, మంద వెంకటస్వామి, తలకొక్కుల శ్రీశైలం, మిద్దె మల్లేశ్, మడత కిషోర్, దేవుళ్లపెల్లి విక్రమ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు..

## కుటుంబ కలహాలతో అతి దారుణంగా భార్యను చంపిన భర్త

### మృతదేహం తరలింపు లో తీవ్ర ఉద్రిక్తత

### పోలీసుల తీరు పట్ల ఆందోళన

### న్యాయం చేయాలని ఆర్ఎస్పి డిమాండ్











మునుగోడు,వార్త మిర్రర్ : కుటుంబ కలహాల నేపథ్యంలో భార్యను అతి కిరాతకంగా హతమార్చిన సంఘటన మండల పరిధిలోని రావిగూడెం గ్రామంలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. గ్రామస్తులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామానికి చెందిన రూపాన్ని ఎల్లయ్య లక్ష్మమ్మ ల కూతురు విజయ(25) ను రావిగూడెం గ్రామానికి చెందిన గుర్రం హరికృష్ణకు ఇచ్చి వివాహం చేశారని తెలిపారు. వివాహ సమయంలో 20 లక్షల నగదు 20 తులాల బంగారాన్ని కట్నంగా ఇచ్చామని తెలిపారు. హరికృష్ణ విజయ దంపతులు హైదరాబాదులోని అన్నోజిగూడ లో ఉంటూ జీవనం వెల్లదీస్తున్న ట్లు తెలిపారు. వీరికి మూడేళ్ల లోపు ఇద్దరు కుమారులు తొమ్మిది నెలల పాప సంతానమని తెలిపారు. కాగా గత కొంత కాలంగా హరికృష్ణ చెడు సావాసాల తో 15 లక్షల రూపాయల అప్పుల చేయగా అత్త రూపని లక్ష్మమ్మ 10 లక్షలు ఇచ్చి అందుకుగాను ఎకరం భూమి కూతురు విజయ పేరిట రిజిస్టర్ చేసినట్లు సమాచారం. కాగా ఇటీవల హరికృష్ణ తన భార్య విజయను అకారణంగా అనుమానించి తరచూ గొడవ పడుతూ ఉండేవాడు అని తెలిపారు దీంతో పలుమార్లు పెద్దమనుషుల సమక్షంలో సమస్య పరిష్కారానికి ప్రయత్నించినట్లు తెలిపారు. గత పది రోజుల క్రితం సదరు హరికృష్ణ భార్య హత్యకు కుట్ర పన్ని హత్యకు ఉపయోగపడే కత్తులు కొనుగోలు చేసినట్లు గమనించిన విజయ తన తల్లికి విషయం చెప్పినట్లు తెలిపారు. త్వరలోనే వచ్చి మాట్లాడతామని చెప్పినట్లు తల్లి రూపని లక్ష్మణ రోదిస్తూ తెలిపింది. గత ఆదివారం చౌటుప్పల్ లో ఉంటున్న విజయ సోదరుడు ఇంట్లో జరిగిన శుభకార్యానికి భార్యాభర్తలు హాజరయ్యారని సోమవారం గొడవల గురించి మాట్లాడదామని విజయ సోదరుడు హరికృష్ణ తో తెలపడంతో హుటాహుటిన భార్యాపిల్లలతో రావిగూడెం వచ్చినట్లు తెలిపారు. ఈ రెండు మూడు రోజుల్లో మాట్లాడదామని అనుకున్నామని ఇంతలోనే ఈ దారుణానికి ఒడిగట్టినట్లు తెలిపారు.

### మృతదేహం తరలింపు పట్ల ఆగ్రహం

విజయ మృతదేహాన్ని తరలించే క్రమంలో పోలీసులకు మృతురాలి బంధువులకు తీవ్ర వాగ్వాదం జరిగింది తలకు తీవ్రమైన గాయం తో పాటు చేయి విరిగింది అని వెన్నుపూసకు తీవ్రగాయాలు అయ్యాయని మృతురాలి కుటుంబ సభ్యులకు బంధువులకు సమాచారం ఇవ్వకుండా పంచనామా చేయకుండా గ్రామపంచాయతీ ట్రాక్టర్ లో మృతదేహాన్ని ఎందుకు తరలిస్తున్నారని పోలీసులను ప్రశ్నించారు మృతురాలి కుటుంబ సభ్యులను స్టేషన్కు తరలించి హరికృష్ణ సంబంధీకుల తో విజయ మృతదేహాన్ని పోస్టుమార్టానికి పంపించడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు పోలీసుల తీరుకు నిరసనగా మృతురాలి కుటుంబ సభ్యులు బంధువులు పోలీస్స్టేషన్ ఎదుట రాస్తారోకో నిర్వహించారు నిరసనకు బీఎస్పీ మండల కమిటీ మద్దతు తెలిపింది ట్రాఫిక్ అంతరాయం కలుగుతుందని పోలీసులు వారిని అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలని విజయం హత్యచేసిన భర్త హరికృష్ణ తో పాటు కుటుంబ సభ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

### ఆర్ ఎస్ పి మద్ధతు

విజయ మృతి విషయం తెలుసుకున్న బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్థానిక పోలీస్ స్టేషన్ సందర్శించి మృతురాలి తల్లి బంధువులను వివరాలు అడిగి తెలుసుకున్నారు స్థానిక ఎస్ఐ సతీష్ రెడ్డి తో మాట్లాడి నిబంధనలకు విరుద్ధంగా ఎలా ప్రవర్తిస్తారు అని ప్రశ్నించారు మృతురాలి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వకుండా పంచనామా చేయకుండా మృతదేహం తరలించడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు జిల్లా ఎస్ పి డి ఎస్ పి ల తో ఫోన్లో మాట్లాడి నాలుగు గంటల్లోగా విజయ హత్య కేసు నిందితులను రిమాండ్ కు పంపాలని డిమాండ్ చేశారు మృతురాలికి ముగ్గురు చిన్న పిల్లలు ఉన్నందున జిల్లా కలెక్టర్ మానవతా దృక్పథంతో స్పందించి 15 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.

# ధర్మ యుద్ధంలో ధర్మాన్ని గెలిపించండి

## రాజ్ గోపాల్ రెడ్డి కి డప్పులు,కోలాటలతో స్వాగతం

## కేసీఆర్ కుటుంబం జైలు కెళ్లడం ఖాయం



మునుగోడు.వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల్లో జరుగుతున్న ధర్మ యుద్ధంలో ధర్మాన్ని కాపాడాలని మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మునుగోడు ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో గడప గడప కు ప్రచారంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ.గ్రామాలలో మద్యం షాపులు పెంచి యువత మరణాలకు కారణమౌతు మహిళల పుస్తెలు సీఎం కెసిఆర్ తెంచుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. కలవలపల్లి గ్రామ టీఆరెయస్ ఇంచార్జి భూపాల్ రెడ్డి భరతం పట్టడానికి మా అన్న వెంకట్ రెడ్డి రెడీ గా ఉన్నడూ అని జోస్యం చెప్పారు. రాబోయే కాలంలో కేసీఆర్ కుటుంబం జైలు పాలు అవుతుందని స్పష్టం చేశారు. 90 శాతం పూర్తిచేసిన ఉదయసముద్రం ప్రాజెక్ట్ ను పూర్తి చేయకుండా జగదీశ్ రెడ్డి ఇక్కడ సిగ్గు లేకుండా తిరుగుతున్నాడని ఎద్దేవా చేశారు. కేంద్రం సహాయంతో అభివృద్ధి చేసి మునుగోడు ముఖచిత్రం మారుస్తా అని అన్నారు ప్రజస్వామ్యాన్ని కాపాడాలంటే కమలం పువ్వు గుర్తు మీద ఓటేసి గెలిపించండి అని ప్రజల ను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సురేష్ రెడ్డి,చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, రవికుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

## తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా



మునుగోడు.వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా పిలుపునిచ్చారు ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు ఎడవల్లి సురేష్ కుమార్ అధ్యక్షతన గురువారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు మునుగోడు నియోజకవర్గం లో ఉన్నటువంటి ఆర్యవైశ్యులందరూ టిఆర్ఎస్ పార్టీ కి పూర్తి మద్దతు తెలుపుతూ మునుగోడు ఉప ఎన్నికల్లో కూసుకుంట్లా ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజార్టీ గెలిపిస్తామని పునరుద్ఘాటించారు సీఎం కేసీఆర్ ఆర్యవైశ్యుల పట్ల సానుకూల దృక్పథంతో ఉండి త్వరలో తెలంగాణ రాష్ట్రంలో ఆర్యవైశ్యుల కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామన్న హామీ త్వరలో నెరవేరుస్తాడని ఆశాభావం వ్యక్తం చేశారు మునుగోడు నియోజకవర్గంలో ఆర్య వైశ్యులు కు ఆర్య వైశ్య భవనం నిర్మించడానికి కృషి చేస్తానని తెలిపారు. కేసీఆర్ చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో ఎక్కడ కూడా అమలు కావడం లేదు అన్నారు. ఈ కార్యక్రమంలో పరిటాల సాంబశివరావు, జిన్నం వేణు,నరేష్ గుప్తా, శ్రావణ్ గుప్తా, మునుగోడు మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి సాదు రాములు, ఉపాధ్యక్షులు గజ్జెల కిషన్, శ్రీకాంత్ ,సుదర్శన్ చిన్నస్వామి ,తదితరులు పాల్గొన్నారు.

# ఆసరా పెన్షన్ల పై విచారణ చేసి అర్హులైన వారికి పెన్షన్లను పునరుద్ధరించాలి



మిర్యాలగూడ వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుటుంబ సర్వే ఆధారంగా అర్హులైన వారికి ఆసరా పెన్షన్ ఇవ్వాలని ఎంపిటిసిల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జం సాయి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మిర్యాలగూడలో విలేకరులతో మాట్లాడుతూ గడిచిన రెండు నెలల క్రితం తెలంగాణ ప్రభుత్వం అందించిన 2000 రూపాయల ఆసరా పెన్షన్లను గతంలో ప్రభుత్వం చేపట్టిన కుటుంబ సమగ్ర సర్వే ఆధారం చేసుకుని సర్వే చేసినప్పుడు కొంతమందికి భూములు వాహనాలు ఉన్నాయి అని ఈ మధ్యకాలంలో ఇచ్చిన ఆసరా పెన్షన్లను కనీస విచారణ లేకుండా ఆన్లైన్ పద్ధతిలో తొలగించాలని అన్నారు. సమగ్ర సర్వే చేసి సుమారు 8 సంవత్సరాలు కావస్తున్నది అప్పటినుండి ఆర్థిక పరిస్థితులు బాగోలేక ఆరోగ్య సమస్యలతో భూములను వాహనాలను అమ్ముకొని ఈనాడు నిరుపేదలుగా మిగిలిపోయి ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ధ్రువపత్రాలు సమర్పించి పెన్షన్ పొందడం జరిగింది. అలాగే వికలాంగుల పెన్షన్ కుటుంబంలో ఒకరికి ఉండబడినా కూడా ఆసరా పెన్షన్ కు అర్హులే అని ప్రభుత్వం జీవో ఇచ్చినా కానీ కుటుంబంలో ఒకరికి వికలాంగుల పెన్షన్ వస్తుంది అని ఆసరా పెన్షన్ తొలగించడం జరిగింది.. గతంలో వృద్ధాప్య పెన్షన్ వస్తున్న క్రమంలో కొంతమందికి యాక్సిడెంట్ ల రూపేనా వివిధ కారణాల వలన అంగవైకల్యం చెందిన కొంతమంది తాత్కాలిక సదరం సర్టిఫికెట్స్ తో వికలాంగుల పెన్షన్ పొందడం జరిగింది ఆ సర్టిఫికెట్ వ్యాల్యూ అయిపోయిన తర్వాత మళ్లీ రెన్యువల్ కాక వికలాంగుల పెన్షన్ మరియు వృద్ధాప్య పెన్షన్ రాక చాలామంది పేద కుటుంబాలకు చెందిన వారు ఇబ్బందులకు గురవుతున్నారు ఇట్టి విషయాల మీద ఈరోజు నల్లగొండ జిల్లా డి ఆర్ డి ఓ పిడి కాలిందిని గారినీ కలిసి పెన్షన్ దారులు పడుతున్న ఇబ్బందులను వారి దృష్టికి తీసుకెళ్లి తక్షణమే ఇట్టి విషయాలను ముఖ్యమంత్రి కేసీఆర్ గారి దృష్టికి మరియు సంబంధిత పంచాయతీరాజ్ మినిస్టర్ గారి దృష్టికి తీసుకొని వెళ్లి అర్హులైన ఆసరా మరియు వృద్ధాప్య , వికలాంగుల పెన్షన్ దారులకు న్యాయం చేయాలని వినతి పత్రం అందజేయడం జరిగిందని అన్నారు.

# ఫలించిన కార్మికుల పోరాటం

### మంత్రి మల్లారెడ్డి చొరవతో కార్మికుల డిమాండ్లను అంగీకరించిన ప్రతిష్ట యాజమాన్యం.

### మంత్రికి కృతజ్ఞతలు తెలియజేసిన కార్మికులు



చౌటుప్పల్ వార్త మిర్రర్: ప్రతిష్ఠ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, కార్మికులకు నూతన వేతన ఒప్పందం చేయాలని గత 22 రోజులుగా ప్రతిష్ట ఇండస్ట్రీస్ లిమిటెడ్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మె విజయాన్ని సాధించింది. ప్రతిష్ట కార్మికుల సమస్యల పరిష్కారం కోసం గత 22 రోజులుగా రాత్రింబవళ్లు కొనసాగుతున్న సమ్మె విజయాన్ని సాధించిందని,కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి సమక్షంలో యాజమాన్యంకు మరియు ప్రతిష్ట యూనియన్ నాయకత్వం మధ్యలో జరిగిన చర్చలు విజయవంతమై ఒప్పందం కుదరిందని సమ్మె విరమిస్తున్నట్టు కార్మికులు తెలియజేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఉన్న జీతానికి అదనంగా 3200 రూపాయలు పెంచడం కోసం యాజమాన్యం అంగీకరించడం జరిగిందని తెలియజేశారు.ప్రతి రెండు సంవత్సరాలకు కార్మికులకు నూతన వేతన ఒప్పందం పెరిగిన ధరలకు అనుగుణంగా చేసే విధంగా, పరిశ్రమలో కనీస క్యాంటీన్ సౌకర్యం కల్పించేటట్టుగా, ఈఎస్ఐ లిమిట్ క్రాస్ అయిన వారికి మెడికల్ ఇన్సూరెన్స్ చేసేటట్టుగా ,మరియు కార్మిక యూనియన్ నాయకులు పెట్టిన డిమాండ్స్ ని యాజమాన్యం పరిష్కారం కోసం అంగీకరించడం జరిగిందని జె ఎల్ సి సమక్షంలో రాతపూర్వకంగా రాసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి సమక్షంలో జరిగిన ఈ చర్చలలోజె ఎల్ సి చతుర్వేది, ప్రతిష్ట ఇండస్ట్రీస్ ఎండి రాజా కిరణ్ ,ప్రతిష్ట స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లూరి మల్లేశం, టిఆర్ఎస్ కెవి జిల్లా ప్రధాన కార్యదర్శి ఢిల్లీ మాధవరెడ్డి, యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఎండి పాషా ,గడ్డం వెంకటేష్ సిఐటియు జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి యూనియన్ ఆఫీస్ బేరర్స్ యాదయ్య సత్యనారాయణ తదితరులు పాల్గొనడం జరిగింది.



# టీఆర్ఎస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు

## రాష్ట్ర అభివృద్ధి కేసీఆర్ తోటే సాధ్యం మంత్రి మల్లారెడ్డి

చౌటుప్పల్ వార్త మిర్రర్: కెసిఆర్ పాలనలో సబ్బండ వర్గాలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు చౌటుప్పల్ మండలం ఆరెగూడెం, రెడ్డి బాయి, గుండ్ల బాయి, సైదాబాద్, గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రజలతో మమేకమై వారి సమస్యలను మంత్రి మల్లారెడ్డి అడిగి తెలుసుకోవడం జరిగింది. గ్రామంలో అర్హులైన వారందరికీ పింఛన్లు వచ్చేలా చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది, మంత్రి మల్లారెడ్డి తో కలిసి గుండ్ల బాయి మాజీ సర్పంచ్ నందగిరి శ్యామ్ ఆధ్వర్యంలో మహిళలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరడం జరిగింది. అనంతరం మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమ పథకాలను కొనసాగించాలంటే మునుగోడు గడ్డపై టిఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మునుగోడు లో బిజెపి గెలిస్తే సంక్షేమ పథకాలన్నీ కుంటుపడతాయని ప్రజలను పట్టించుకునే నాధుడే ఉండడని తెలిపారు. అనంతరం సైదాబాద్ గ్రామంలో వివిధ పార్టీల నుండి 25 మంది టీఆర్ఎస్ పార్టీలో మంత్రి మల్లారెడ్డి సమక్షంలో చేరారు. వారందరినీ పార్టీ కండువాలు కప్పి మంత్రి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి, బోడుప్పల్ నాయకులు శత్రుఘ్న, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు గోదంగడ్డ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ మల్లేశం, నాయకులు భీమిడి వెంకటరెడ్డి, శాగ మల్లారెడ్డి, మహేందర్ రెడ్డి, ఆవుల నరసింహ, పిసాటి అంజిరెడ్డి, భీమిడి ఇద్దం రెడ్డి, జక్కుల సత్తిరెడ్డి, మాధగోని అంజయ్య, నందగిరి పద్మ ,భీమిడి పూజిత, వెంకటమ్మ, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు



# పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ టాగూర్

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 13 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలో 5వార్డ్ తిమ్మరాశి పల్లి గ్రామ వాస్తవ్యులు రవీందర్ కౌన్సిలర్ సోదరుడు వెంకటయ్య మరణించిన విషయం తెలుసుకోని, చైర్మెన్ ఎడ్మ సత్యం మాజీ చైర్మెన్ శ్రీశైలం 1వార్డ్ కౌన్సిలర్ బాలు నాయక్ స్వేరో రామస్వామి మరియు బి.ఆర్.ఎస్ నాయకులతో కలిసి వారి పార్థివ దేహానికి పూలమాలవేసి వారి ఆత్మకు శాంతి కలగాలని నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. తదుపరి కల్వకుర్తి టౌన్ ప్రెసిడెంట్ బావండ్ల మధు తండ్రి శివైక్యం పొందిన విషయం తెలుసుకుని వారి స్వగృహంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించారు

# నేతాజీ ములాయం సింగ్ యాదవ్ మరణం తీరని లోటు సమాజ్ వాదీ పార్టీ జిల్లా ఇంచార్జీ ఎం.డి.రషీద్ ఖాన్



వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 13: సమాజ్ వాదీ పార్టీ వ్యవస్థాపకుడు,మాజీ ముఖ్యమంత్రి ములాయం సింగ్ యాదవ్ మరణం భారత రాజకీయాలకు తీరని లోటని సమాజ్ వాదీ జ్యాదీ బయవ పార్టీ జిల్లా ఇంచార్జీ ఎం.డి. రషీద్ ఖాన్ పేర్కొ న్నారు. మంగళవారం సమాజ్ వాదీ పార్టీ జి ల్లా కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడు తూ ఉత్తరప్రదేశ్ రాజకీయాల్లో ములాయం సింగ్ యాదవ్ కీలక పాత్ర పోషించారని అన్నారు.వరుసగా మూడు సార్లు అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పని చేశారని, కేంద్ర రక్షణ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారని గుర్తు చేశారు.ఆయ న మరణం తీరని లోటని అన్నారు

# కార్తీక మసోత్సవ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన: ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



పరకాల : వార్త మిర్రర్ : పరకాల పట్టణంలో సుప్రసిద్ధ శైవ క్షేత్రంగా విరాజుల్లుతున్న శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానము నందు శ్రీ శుభ కృత్ నామ సంవత్సర కార్తీక శుద్ధ ప్రతిపత్ తేదీ 26న బుధవారం మార్గశిర శుద్ధ ప్రతిపద్ తేదీ 24 నవంబర్ గురు వారం కార్తీకమాస ఉత్సవపూర్వక వజ్రగ్రధిత పాశుపత మహారుద్ర యాగ సహిత ఆకాశ దీపోత్సవ మహా అన్నదాన మహోత్సవములకు సంబంధించిన కరపత్రమును పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హనుమకొండ లోని వారి నివాసంలో కుంకుమేశ్వర ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు ఆలయ కమిటీ సభ్యులు మరియు కౌన్సిలర్స్ సమక్షంలో కార్తీక మాసోత్సవ ఆహ్వాన పత్రికను అందించి సాదరంగా ఆహ్వానించారు .ప్రముఖ శైవాంగమా పండితులు బ్రహ్మశ్రీ కోమాళ్ళ పల్లి సంపత్ కుమార్ శర్మ ఆచార్యత్వమున అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. కార్తీక మాసోత్సవ 30 రోజులను పురస్కరించుకొని దేవాలయం నందు భక్తులు రూ. 1116 /- చెల్లించి రసీదు పొందిన వారి యొక్క కుటుంబ సభ్యుల గోత్రనామాలతో ప్రాతఃకాలా రుద్రాభి షేకం నిర్వహించ బడును అదే విధంగా కార్తీక మాసం 30 రోజులు సాయంత్రం 6 గంటలకు ఆకాశదీపోత్సవ సమయమున రూ.1116 చెల్లించిన భక్తులు కుటుంబ సభ్యుల గోత్రనామాలతో పూజ కార్యక్రమాలు నిర్వహించనున్నారు, ఈ సదవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ చైర్మన్ వెంకటేశ్వర్లు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు తోపాటు ఆలయ కమిటీ సభ్యులుపోచు రాజు సుజాత ,రావులకొలను ప్రసాద్,కందుకూరి శ్రీధర్,ఏకు రఘుపతి మరియు పరకాల పురపాలకు సంఘం చైర్మన్ సోదా అనిత రామకృష్ణ వైస్ చైర్మన్ వేగూరి విజయపాల్ రెడ్డి ఏఎంసి చైర్మెన్ బండి సారంగపాణి కౌన్సిలర్లు మడికొండ సంపత్ కుమార్ ఒంటేరు సారయ్య,గోపి , దామెర మొగిలి, ఏకు రాజు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మార్క రఘుపతి గౌడ్, పసుల రమేష్, అనిల్ ,బండి సదానందం,శనిగరపు నవీన్ ,పలువురు నాయకులు పాల్గొన్నారు.



# కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ స్థలంలో నాన్ వెజ్ మార్కెట్ కేటాయిచ్చాడని బీజేపీ స్వాగత్తిస్తుంది

వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 13 : అదేవిదంగా రైతులకి నూతన వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు చేసి 10 ఎకరాలు రైతులకి కేటాయించాలి అని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది, నాన్వెజ్ మార్కెట్ కి కూడా పూర్తి స్థాయి వసతులు ఏర్పాటు చెయ్యాలి అని కోరుతుంది.ఈ కార్యక్రమం లో కోరుట్ల నియోజకవర్గం నాయకులు సురభి నవీన్ కుమార్,పుదరి అరుణ,సుకెందర్ గౌడ్,కిషన్ మోర్చా నాయకులు రంజిత్,రాజేందర్,కోరుట్ల మండల అధ్యక్షులు పంచిరి విజయ్,యూసుఫ్ నగర్ సర్పంచ్ గుగ్గిల్ల తుకారం గౌడ్,కోరుట్ల బీజేపీ నాయకులు చిరుమళ్ళ ధనుంజయ్,మొలుమూరి రాజ మురళి, పోతుగంటి శ్రీనివాస్, బింగి వెంకటేష్, మాడవెని నరేష్, పెండం గణేష్ ,ఇందురి తిరుమల వాసు, పీసరి నర్సయ్య,గిన్నెల అశోక్, సోరపక రమేష్,గుద్దేటి రాజేందర్,ఎర్ర రాజేందర్ ఇత్యాల నవీన్ కుమార్,సాయి చంద్,గుంటుక నాగరాజ్, నవీన్, ఓం ప్రకాష్,బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు



# మునుగోడులో మంత్రి గంగుల ప్రచారానికి విశేష స్పందన

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మునుగోడు లో టిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతోంది, రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్ సంస్థాన్ నారాయణ పురంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వం పేదలకు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి మంత్రి వివరిస్తుంటే వారి నుండి విశేష స్పందన లభించింది. తమను కడుపులో పెట్టి చూసుకుంటున్న కేసీఆర్, టిఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా ఉంటామని మునుగోడు ప్రజానీకం జై జైలు పలుకుతున్నారు. సంస్థాన్ నారాయణపురం పరిధిలో ప్రతి ఓటు టిఆర్ఎస్కే పడుతుందని అక్కడి నేతలు కార్యకర్తలు దీమా వ్యక్తం చేస్తున్నారు. స్థానిక సర్పంచ్ శికిల మెట్ల శ్రీహరి, టిఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## మునుగోడులో రాజగోపాల్ రెడ్డి గెలుపు తథ్యం.. బీజేపీ నాయకులు ఉప్పల లింగస్వామి..



సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మునుగోడులో బిజెపి గెలుపు తథ్యం బీజేపీ జెండా ఎగరడం ఖాయమని బీజేపీ నాయకులు ఉప్పల లింగస్వామి అన్నారు.అనంతరం మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్ని కల సందర్భంగా ఎన్నికల బరిలో బిజెపి అభ్యర్థిగా దిగిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని ఎదిరించే సత్తా ఏ పార్టీకి లేదని.రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేసింది తన సొంత లాభాల కోసం కాదు మునుగోడు ప్రజల అభివృద్ధి కోసం అని అన్నారు.మన నియోజకవర్గ అభివృద్ధి కావాలని రాజనామా చేసి మరొకసారి మునుగోడు నుండి బిజెపి అభ్యర్థిగా నిలబడి మునుగోడు అభివృద్ధి కోసం ఆయన త్యాగం దేశ చరిత్రలో చెప్పుకోలేనిదన్నారు. మునుగోడులో బిజెపిని గెలిపించి మునుగోడు అభివృద్ధికి ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త మునుగోడు నియోజకవర్గం నాయకులు ఆయనకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.




## రాజగోపాల్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

వార్త మిర్రర్ జడ్చర్ల : జడ్చర్ల పట్టణానికి చెందిన రాజగోపాల్ రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గురువారం %వావూ% నగర్ లోని రాజగోపాల్ గృహాన్ని సందర్శించి వారి కుటుంబసభ్యులను పరమశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్చర్ల నియోజకవర్గ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన అభిమన్యురెడ్డి

వార్త మిర్రర్ జడ్చర్ల : రాజాపూర్ మండలంలోని కొర్రతండా గ్రామ పంచాయతీలో కేతావత్ రాములు అనారోగ్యంతో మరణించారు. వారిమృతికి సంతాపం తెలిపిన తెరాస పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అంత్యక్రియల ఖర్చుల కోసం బాధిత కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. కొర్ర తండా సర్పంచ్ హన్య నాయక్, అభిమన్యు యువసేన కోశాధికారి కొర్ర హాతీరామ్ నాయక్, కొర్ర కిషన్, పెంట్య, దేవుజ్య, తార్యా, రెడ్యానాయక్, గోపాల్, బాసు, అంబిర్యా, తాండవాసులు తెరాస నాయకులు, తదితరులు పాల్గొన్నారు



## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించిన యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి

వార్త మిర్రర్ జడ్చర్ల : రాజాపూర్ మండలకేంద్రానికి చెందిన బోయ లింగం(50) అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలిసిన %ట=చా% పార్టీ నాయకులు చించోడ్ అభిమన్యు రెడ్డి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం మండలాధ్యక్షులు కప్పెరి బచ్చిరెడ్డి, రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షులు హన్మగళ్ల నర్సింహులు, %వావీజ% డైరెక్టర్ దేవేందర్, నాయకులు నరహరి, సత్తయ్య, యాదగిరి, దస్తగిరి, కురుమయ్య, విజయ్, శ్రీను, రాము, సింహాద్రి, శివ, నవీన్, శంకర్ ఉన్నారు.



## డాక్టర్ రవి నాయక్ రాష్ట్రస్థాయి క్రికెట్ విజేతలకు బహుమతి ప్రధానం

దేవరకొండ అక్టోబర్ 13 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణంలో డాక్టర్ రవి నాయక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ గత నెల 25న ప్రారంభమైన రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలో పాల్గొన్న విజేతలకు పిసిసి మెంబెర్ డా. రవి నాయక్ ఆధ్వర్యంలో బహుమతులు ప్రధానం చేసారు. మొదటి విజేత బోయగూడెం టీం (బహుమతి 1,00,000 రూపాయలు),రెండవ విజేత హైదరాబాద్ టీం (50,000 రూపాయలు)మ్యాన్ ఆఫ్ ది సిరీస్ (7777 రూ..) స్థానిక పిపిఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన అవార్డు ప్రధానోత్సవం పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి టోర్నమెంట్ నిర్వహించడం వల్ల మట్టిలో మాణిక్యాల వలె ప్రతిభావంతులని గుర్తించవచ్చునని, అలాగే ప్రతిభ ఆధారంగా క్రీడాకారులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగగలరని ఆయన అన్నారు.ఇట్లాంటి క్రీడలకు యువతకు ఎప్పుడు నా సహాయ సహకారాలు తప్పకుండా ఉంటాయని భవిష్యత్తులో ఇట్లాంటి కార్యక్రమాలు. చేయడంలో నేను ముందుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమంత శ్రీనివాస్, స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్విటి బిజెపి నాయకులు నక్క వెంకటేష్ యాదవ్ పాల్గొన్నారు.

# మూడు ఆర్లకు నాలుగో ఆరే.. రాజ్‌గోపాల్‌రెడ్డి

**మునుగోడు లో గెలిచేది రాజే**

**సంస్థాన్ లో ప్రచారంలో జోష్ లో రఘునందన్ రావు**

**కార్యకర్తలతో కలసి చాయ్ తాగుతున్న దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు**

సంస్థాన్ నారాయణపురం,వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికలో భాజపా గెలుపుతో మూడు ఆర్ లకు నాలుగో ఆర్ రాజ్ గోపాల్ రెడ్డి తోడవుతాడని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు సవాల్ చేశారు.మండల కేంద్రంలో ఉప ఎన్నికల్లో భాగంగా గురువారం ఆయా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఇంటింటికి నడకాయతనతో ప్రతి ఓటరును కలిసి భాజపాకు ఓటు వేయాలని కోరారు. హెూటల్లో చాయ్ తాగుతూ కార్యకర్తలను సంబరపరిచాడు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. మునుగోడులో బిజెపి బలం పెరుగుతున్నదని కెసిఆర్ కు గుబులు పుట్టిందన్నార. ప్రభుత్వానికి ఉన్న వ్యతిరేఖతో భాజపాకు మంచి స్పందన వస్తుందని తెలిపారు.డబ్బు అనే అహంకారంతో విర్రవీగుతున్న తెరాస మంత్రులకు,ఎమ్మెల్యేలకు మునుగోడు ఉప ఎన్నికల తీర్పు ఒక గుణపాఠం అవుతుందని విమర్శించారు. కుటుంబ పాలన అంతమై ప్రజలకు విముక్తి పొందాలంటే భాజపాను గెలిపించాలని కోరారు.దుబ్బాకలో నేను గెలిస్తే ప్రగతి భవన్ నుంచి సీఎం కేసీఆర్ బయటకు వచ్చారనీ, హుజూరాబాద్ లో గెలిస్తే ఫామ్ హౌజ్ నుంచి బయటకు వచ్చాడనీ ఇప్పుడు మునుగోడులో గెలిస్తే ప్రజల వద్దకు వస్తారని ఎద్దేవ చేశారు. అనంతరం వివిధ గ్రామాలకు



చెందిన పలువురు ఆయన సమక్షంలో భాజపాలో చేరారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దోసూరు వీరారెడ్డి,దాసోజు వెంకటాచారి,ఉప్పల లింగస్వామి, బద్దం యాదయ్య, బాకారం నాగరాజు, గొల్లూరి యాదగిరి, మొగుదాల వెంకటేశం, గూడూరు ఇంద్రసేనారెడ్డి, సుర్వి రాజు, రాచకొండ గిరి తదితరులు పాల్గొన్నారు

# డబ్బుతో ముందుకు వస్తున్న పార్టీలను నమ్మకండి

**సర్వేలు,మల్లారెడ్డిగూడెం, గుజ్జాలో పాల్వాయి ప్రచారం**



సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : డబ్బుతో ముందుకు వస్తున్న రాజకీయ నాయకులను గ్రామంలో అడుగుపెట్టకుండా వారి మాయ మాటలను నమ్మకండి అని మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి అన్నారు మునుగోడు నియోజకవర్గ ఉపనిక లో భాగంగా మండలంలోని సర్వేల్ మల్లారెడ్డిగూడెం గుజ్జ గ్రామాలలో ఇంటింటి ప్రచారంలో బొట్టు పెట్టి ఆడపడుచులను ఓటు గుర్తును చూపించి అభ్యర్థించడం జరిగింది అనంతరం ఆమె మాట్లాడారు మునుగోడు లో స్థాపితం లేని కమలం పార్టీ ప్రజలను తప్పుదోవ పట్టించి డబ్బు ప్రలోభాలకు మభ్యపెట్టి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్నారు ఇలాంటి నాయకులకు ప్రజల సమస్యలు ముఖ్యం కాదు డబ్బులే ముఖ్యం అని మిమ్ములని మభ్యపెట్టి లొంగదీసుకుంటున్నారన్నారు. అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు హామీలు ఇచ్చి నెరవేర్చే పరిస్థితి లేకుండా మళ్లీ ఓట్లు అడగడానికి ఈ రెండు పార్టీలు మన గ్రామానికి వస్తున్నాయి వారికి తగిన బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు.నా తండ్రి పాల్వాయి గోవర్ధన్ రెడ్డి మీకు కాంగ్రెస్ కి చేసిన సేవలు అలాంటి నాయకులు చేసిన సేవల వల్లే ఈ ప్రాంతాలు అభివృద్ధి జరిగాయి తప్ప తెరాస ప్రభుత్వం వల్ల ప్రజలకు శూన్యమే జరిగిందన్నారు.ఆడబిడ్డగా నన్ను ఈసారి కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుపై ఓటు వేసి అసెంబ్లీకి పంపించే బాధ్యత మీలో ఉంది అని వివరించారు.ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి గంద్ర సత్యనారాయణ రావు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లమల్ల కృష్ణారెడ్డి,శోభారాణి, శేఖర్ రెడ్డి,చిలుకని రాజు తదితరులు పాల్గొన్నారు

# దేశాన్ని కాపాడుకుందాం



నరేంద్రమోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తరువాత దేశ ఆర్థిక, సామాజిక పరిస్థితులు దారుణంగా దిగజారుతున్నాయి. మన్ కీ బాత్, మేక్ ఇన్ ఇండియా, ఒకే దేశం ఒకే పన్ను, ఒకే విధానం నినాదాలతో ప్రజలకు కుచ్చుటోపీ పెడుతున్నారు. ఆయన మాటలకు, చేతలకు పొంతన లేదు. కానీ ఇవేమీ పట్టించుకోని బీజేపీ, దాని మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్ దేశాన్ని హిందూ రాష్ట్రంగా మార్చడానికి వడివడిగా అడుగులు వేస్తున్నాయి. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చి 8 ఏండ్లు గడుస్తున్నప్పటికీ కొత్తదనం లేకపోవడం, ప్రభుత్వ రంగ సంస్థలను పూర్తిగా ధ్వంసం చేస్తూ ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ పేరుతో కంపెనీలను తెగనమ్ముతున్నది. గ్యాస్, పెట్రోల్, డీజిల్ లాంటి ధరలు అడ్డగోలుగా పెంచి పేద ప్రజల కొనుగోలు శక్తిని హరిస్తున్నది. గుజరాత్ నుంచి ప్రారంభమైన మోదీ కాషాయీకరణ విధానం దేశమంతా విస్తరింపజేయడమే లక్ష్యంగా బీజేపీ సాగుతున్నది. అన్ని రాష్ట్రాల్లో అధికారం తమకే చెందాలనే దురుద్దేశంతో ప్రాంతీయపార్టీలు, జాతీయ పార్టీలు అని తేడా లేకుండా బీజేపీయేతర పార్టీలు అధికారంలో ఉన్నచోట ప్రభుత్వంలో చిచ్చుపెడుతున్నది. అక్రమంగా అధికారాన్ని హస్తగతం చేసుకుంటున్నది. ఇప్పుడు దక్షిణ భారతదేశంలో అధికార సాధనే లక్ష్యంగా చాలా సీరియస్‌గా పావులు కదుపుతున్నది. భారతదేశాన్ని కాస్తా హిందూ దేశంగా మార్చాలనే దురుద్దేశపూరిత ఆలోచన బీజేపీలో ఉన్నది. ప్రశ్నించే గొంతుకలను నొక్కివేస్తున్నది. వారికి వ్యతిరేకంగా మాట్లాడిన వారిపై ఈడీ, ఐటీ, సీబీఐ దాడులు చేపిస్తూ రాజకీయ ప్రభావాన్ని తగ్గిస్తున్నది. మతోన్మాద, నియంతృత్వ, ఫాసిస్టు, ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న మోదీ మరోసారి అధికారంలోకి వస్తే మరింత రెచ్చిపోయే ప్రమాదం పొంచివున్నది. బీజేపీ దూకుడును అడ్డుకోవడానికి ప్రతిపక్షపార్టీలు కూడా దూకుడుగానేవ్యవహరిస్తున్నాయి. ప్రాంతీయ పార్టీలు ఆయా రాష్ట్రాల్లో తమ ఉనికిని నిలబెట్టుకుంటున్నాయి. చాలా రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలే అధికారంలో ఉన్నాయి. అయితే ప్రాంతీయ పార్టీల అధికారాన్ని కూల్చే ప్రయత్నంలో బీజేపీ ఉన్నది. అధికారం కోసం అర్రులు చాచే రోజుల్లో సైతం ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా సీపీఐ పని చేస్తున్నది. అక్టోబర్ 16న 'సేవ్ నేషన్' పేరుతో నిర్వహించే జాతీయ సదస్సులో బీజేపీకి వ్యతిరేకంగా పోరాడుతున్న పార్టీలను ఒకతాటిపై తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నది. బీజేపీతో కలిసి బీహార్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నితీష్‌కుమార్, దానితో విభేదించి ఆర్జేడి, వామపక్షాలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. బీజేపీకి వ్యతిరేకంగా జరుగుతున్న పరిణామాలకు బీహార్‌ను ఒక ఉదాహరణగా తీసుకోవచ్చు. మరోవైపు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ ద్వారా జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించేందుకు సిద్ధమవుతున్నారు. సార్వత్రిక ఎన్నికలకు ఇంకా ఏడాదికి పైగానే సమయం ఉన్నప్పటికీ ఇప్పటినుంచే దేశ రాజకీయాలు వేడెక్కుతున్నాయి. దేశ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో బీజేపీ వ్యతిరేక కూటమి, అలాగే బీజేపీ, కాంగ్రెస్‌యేతర కూటములపై రకరకాల చర్చలు సాగుతున్నవి. ఇలాంటి పరిస్థితుల్లో వామ పక్షాలు కీలక పాత్ర పోషించాల్సి ఉన్నది. దేశం సంక్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న ప్రస్తుత నేపథ్యంలో సీపీఐ 24వ జాతీయ మహాసభలు విజయవాడలో అక్టోబర్ 14 నుంచి 18 వరకు జరుగనున్నాయి. నిరంకుశ, మతోన్మాద, ఫాసిస్టు బీజేపీని 2024లో గద్దె దింపేందుకు సీపీఐ తన వంతు కర్తవ్యాన్ని జాతీయ రాజకీయాలలో నిర్వహిస్తున్నది. అధికారం కోసం అర్రులు చాచే రోజుల్లో సైతం ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా, అధికారంలో భాగస్వామి కాకుండా దేశానికి ప్రత్యామ్నాయ ప్రభుత్వాలను అందించిన చరిత్ర వామపక్షాలది. 2004లో దేశానికి అప్పుడప్పుడే ప్రమాదకారిగా మారుతున్న మితవాద ఎన్‌డీఏ ప్రభుత్వాన్ని ఓడించి, యూపీఏ 1 ప్రభుత్వ ఏర్పాటులో వామపక్షాలు కీలక భూమిక పోషించాయి. రానున్న ఎన్నికల్లోనూ కీలక పాత్ర పోషించేందుకు సమాయత్తం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో జరుగుతున్న సీపీఐ జాతీయ మహాసభ ద్వారా బీజేపీకి ప్రత్యామ్నాయంగా జాతీయ స్థాయిలో విశాల లౌకిక, ప్రజాతంత్ర , వామపక్ష వేదిక ఏర్పాటుకు రూపకల్పన జరగనున్నది. అక్టోబర్ 16న 'సేవ్ నేషన్' పేరుతో నిర్వహించే జాతీయ సదస్సుకు బీజేపీకి వ్యతిరేకంగా పోరాడుతున్న పార్టీలను ఒకతాటిపై తీసుకువచ్చే ప్రయత్నాలలో భాగంగా బీహార్, కేరళ, తెలంగాణ , తమిళనాడు తదితర రాష్ట్రాల సీఎంలను ఆహ్వానిస్తున్నాము. ప్రతిపక్ష పార్టీల ఐక్యత కోసం జరిగే ప్రయత్నాలకు ఈ మహాసభ ఒక వేదిక కానున్నది.

# సంస్కరణలు అవసరం

దేశంలో అవినీతి, అక్రమాలను అరికట్టడం కేంద్ర దర్యాప్తు సంస్థల బాధ్యత. శాంతి భద్రతలను నెలకొల్పడం పోలీస్ వ్యవస్థ, రక్షణ సంస్థల బాధ్యత. వాటిని ప్రారంభించిన ఉద్దేశం కూడా అదే. కానీ ఇటీవల ఈ సంస్థలను కేంద్ర ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటోందని విమర్శలు వస్తున్నాయి. ఇది వాస్తవమేనని వార్తా కథనాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో దర్యాప్తు, పోలీస్ సంస్థల పనితీరులో సంస్కరణలు తప్పనిసరిగా మారాయి. ప్రతి దేశంలో ప్రజలు శాంతియుతంగా జీవించడానికి, ఆర్థిక పరమైన, సామాజిక పరమైన నేరాలను అరికట్టడానికి పోలీస్, దర్యాప్తు సంస్థలు అత్యావశ్యకం. కానీ మన దేశంలో నేటికీ బ్రిటిష్ వారి సామ్రాజ్య వాద విధానాలు, పోకడలు, విధి విధానాలు పోలీస్, దర్యాప్తు సంస్థల్లో కొనసాగుతుండటం వల్ల ప్రజలకు సరైన న్యాయం జరగడం లేదు. ఆయా సంస్థల్లో రాజకీయ నాయకులు, పాలకుల ప్రమేయం ఉండటం వల్ల అవి స్వతంత్రంగా పని చేయలేకపోవడం మరో ప్రధాన లోపం. స్నేహపూరిత పోలీసింగ్ విధానంతో ఇటీవల పోలీస్ వ్యవస్థ ప్రజలకు చేరువ అవుతున్నా, నేటికీ న్యాయం జరగడంలో ఆలస్యం అవుతున్నది. దర్యాప్తు, పోలీస్ సంస్థల్లో సిబ్బంది కొరత ముఖ్యంగా ఫోరెన్సిక్ సిబ్బంది తక్కువగా ఉండటం, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం తక్కువగా ఉండటం, దోషులను పట్టుకొని శిక్ష విధించడంలో జాప్యం తదితర కారణాల వల్ల బాధితులకు సత్వర న్యాయం జరగడం లేదు. ఈ నేపథ్యంలో రాష్ట్రాల పోలీసు వ్యవస్థలతోపాటు సీబీఐ, ఐబీ, ఈడీ, ఎన్ఐఏ లాంటి కేంద్ర దర్యాప్తు సంస్థల్లో సంస్కరణలు వేగవంతం చేయాలి. ఆ దిశగా నూతన చట్టాలు చేయాలి. ఆయా సంస్థలకు మౌలిక సదుపాయాలు కల్పించి తగినంత సిబ్బందిని నియమించాలి. ఆ సంస్థలకు రాజ్యాంగ పరిపుష్టి కల్పించాలి. 2024 నాటికి అన్ని రాష్ట్రాల్లో జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ)లను ఏర్పాటు చేస్తామని, దేశంలోని అన్ని జిల్లాల్లో ఫోరెన్సిక్ ల్యాబ్స్ ఏర్పాటు చేసి పరిశోధన వేగవంతం చేస్తామని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఇటీవల ప్రకటించారు. ఇది అమలైతే నేరగాళ్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తడం ఖాయం. కానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రాజకీయాల వల్ల, జోక్యం వల్ల ఈ సంస్థల ప్రతిష్ట మసకబారుతున్నది. నిజమైన దోషులకు సరైన శిక్ష పడటం లేదు. ప్రత్యర్థులను వేధించడానికి అధికారంలో ఉన్న ప్రభుత్వాలు, పార్టీలు ఈ సంస్థలను వాడుకుంటున్నాయి. అందుకే ఈ సంస్థల్లో సంస్కరణలు అనివార్యమయ్యాయి. సత్యమేవ జయతే అనే సూక్తి నిజం అవ్వాలంటే ఈ సంస్కరణలు తప్పనిసరి. దేశ ప్రజలందరికీ సరైన న్యాయం జరగాలంటే, వ్యాపారులు స్వేచ్ఛగా వ్యాపారం చేసుకోవాలంటే, రాజకీయ నాయకులు నిర్భయంగా ప్రజా సేవ చేయాలంటే ఈ సంస్కరణలు వెంటనే అమలు కావాలి. 1963లో కేంద్ర ప్రభుత్వ తీర్మానం ద్వారా సీబీఐ ఏర్పాటైంది. మొదట్లో బాగా పని చేసిన ఆ సంస్థ ఆ తర్వాత సిబ్బంది కొరత, కేసుల భారం, రాజకీయ జోక్యం వల్ల ప్రాభవం కోల్పోయింది. నేటికీ ఆ సంస్థకు రాజ్యాంగ పరమైన పూర్తి రక్షణ, విధి విధానాలు, మౌలిక సదుపాయాలు లేవు. ఎల్.పి.సింగ్ కమిటీ, అనేక పార్లమెంటు కమిటీలు ఈ సంస్థను బలోపేతం చేయడానికి పలు సూచనలు చేశాయి. కానీ వాటినీ ఏ ప్రభుత్వమూ అమలు చేయలేదు. మరో కేంద్ర దర్యాప్తు సంస్థ ఇంటిలిజెన్స్ బ్యూరో(ఐబీ)ని బ్రిటిష్ కాలంలో ఏర్పాటు చేశారు. దీనికీ రాజ్యాంగ పరమైన పూర్తి రక్షణ విధివిధానాలు, మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉండగా నేటికీ కల్పించలేదు. ఆధునిక అవసరాలకు, భారత దేశ స్థితిగతులకు అనుగుణంగా దీన్ని తీర్చిదిద్ద లేదు. దర్యాప్తు సంస్థలు నిజాయితీగా, పారదర్శకంగా, ధైర్యంగా పని చేయడానికి అమెరికాలో కాంగ్రెస్నల్ కమిటీలు సూచనలు ఇస్తుంటాయి. బ్రిటన్‌లో దర్యాప్తు సంస్థలు స్వతంత్రంగా పని చేయడం కోసం రాజ్యాంగ రక్షణ కల్పించారు. ఇలాంటి సంస్కరణలు మన దేశంలోనూ అమలు చేయాలి. ప్రస్తుతం మన దేశంలో 530 ఫోరెన్సిక్ ల్యాబ్స్ ఉన్నాయి. వీటిలో 32 ప్రధానమైనవి, 80 ప్రాంతీయమైనవి, మిగిలిన 418 మొబైల్ యూనిట్లు. 140 కోట్ల జనాభా కలిగిన మన దేశ అవసరాలకు ఈ ల్యాబ్స్ సరిపోవు. 2020లో ఏర్పాటు చేసిన నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్సిటీకి తోడుగా మరో మూడు యూనివర్సిటీలు ఏర్పాటు చేయాలి. ఫోరెన్సిక్ సిబ్బందికి ఈ యూనివర్సిటీల్లో శిక్షణ ఇవ్వాలి. నేరాలకు సంబంధించిన చట్టాలపై వారికి అవగాహన కల్పించాలి. కంప్యూటర్ సైన్స్‌లో నైపుణ్యాలు పెంపొందించుకోవడంలో శిక్షణ ఇవ్వాలి. కొత్తగా ఉద్యోగంలో చేరిన వారికి, ఐదు సంవత్సరాల లోపు తగినంత తర్ఫీదు ఇవ్వాలి.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038